**విలేకరులు కావలెను**

కర్నూలు నుండి వెలువడుతున్న 'విజయ సారథి' తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం ఉన్న విలేకరులు కావలెను.. తెలుగు రాష్ట్రాలలోని అన్ని జిల్లాలు మరియు అన్ని మండల కేంద్రాలలో స్థానిక సమస్యలపై పోరాడేందుకు ఆసక్తి ఉన్న రిపోర్టర్లు వెంటనే సంప్రదించండి.. సెల్ నెం: 97003 70499

సీనియర్ జర్నలిస్ట్. ఎడిటర్ : పి.వెంకటేశ్వర్లు



# విజయ సారథి

RNI / APTEL/2015/64956

తెలుగు దినపత్రిక



**టీవీ రిపోర్టర్లు కావలెను**

రెండు తెలుగు రాష్ట్రాలలో సంచలనం సృష్టిస్తున్న విజన్ టీవీలో రిపోర్టర్లు & వీడియో గ్రాఫర్లు, కెమెరామెన్లు కావలెను. ఆసక్తి ఉన్న వారు వెంటనే సం॥ సెల్ నెం: 97003 70499

A.P VISION TV

యండి. పి.వెంకటేశ్వర్లు



చీఫ్ఎడిటర్ : పేరపోగు వెంకటేశ్వర్లు ఆదివారం 02-02-2025 సంపుటి : 11 సంచిక : 28 పేజీలు : 8 వెల : రూ 3-00

కర్నూలు, నంద్యాల, అనంతపురం, కడప, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, విజయవాడ, విజయనగరం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి,శ్రీకాకుళం, కాకినాడ, విశాఖపట్నం, హైదరాబాద్.


# దేశమంటే మట్టి కాదోయ్..దేశమంటే మనుషులోయ్

**గురజాడ మాటలతో బడ్జెట్ ప్రసంగం చేసిన నిర్మలా సీతరామన్**
**రూ. 50,65,345 కోట్లతో కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ రూపకల్పన**
**వేతన జీవులకు ఊరట కలిగిస్తూ..12 లక్షల వరకు ట్యాక్స్ ఫ్రీ**
**చిన్న తరహా పరిశ్రమలకు పెద్ద ఎత్తున ప్రోత్సాహం**
**రైతుల కోసం మరో కొత్త పథకం**
**కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా**
**50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్**
**అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ**
**సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు ప్రోత్సాహకాలు**
**50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు అందచేత**
**వరుసగా ఎనిమిదవసారి బడ్జెట్ ప్రవేశ పెట్టిన నిర్మలా సీతారామన్**



న్యూఢిల్లీ,ఫిబ్రవరి1 వేతన జీవులకు ఊరట కలిగి స్తూ..చిన్న తరహా పరిశ్రమలకు ప్రోత్సాహ మిస్తూ.. అన్నదాతలకు అండగా నిలిచేలా భరోసాని స్తూ...కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారమన్ కేంద్ర వార్షిక బడ్జెట్2 025-26ను లోక్సభలో ప్రవేశపెట్టారు. వైద్య విద్యార్థులకు తీపి కబురు అందించారు. మొత్తం రూ. 50,65,345 కోట్లతో 2025-26 ఏడాది కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ను ప్రవేశపెట్టారు. ఈ బడ్జెట్లో ప్రధా నంగా మధ్యతరగతి ప్రజానీకానికి భారీ ఊరట లభించింది. రూ.12 లక్షలలోపు ఆదాయం ఉన్నవారికి పూర్తిగా పన్ను మినహాయింపు ఇస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. అలాగే రక్షణ శాఖకు అధికంగా నిధులు కేటాయించింది. లోక్సభలో ఎనిమిదోసారి బడ్జెట్ను కేంద్రమంత్రి నిర్మలాసీతారామన్ ప్రవేశపెట్టారు. దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న గురజాడ మాటలను ఉటంకిస్తూ...బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎగుమతులు, పెట్టుబ డులు సహా ఆరురంగాల్లో సమూల మార్పులు చేశారు. వికసిత్ భారత్ కోసం న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ తోపాటు భూ రికార్డుల డిజిటలైజేషన్కు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. హోమ్ స్టే కల్పించేవారికి ప్రభుత్వ రుణాలు, ఐఐటి, ఐఐఎంలో కొత్తగా 10వేల ఫెలోషిప్స్కుబడ్జెట్ లో నిధులు కేటాయించారు. తోలు పరిశ్రమలు, బొమ్మల రంగానికి బడ్జెట్ లో చేయూతనిచ్చారు. కొత్తగా నేషనల్ ఇనిస్టిట్యూట్ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ సంస్థను ప్రారంభిస్తామన్నారు. మేకిన్ ఇండియా కోసం జాతీయస్థాయి ప్రణాళిక రూపొందిస్తు న్నట్లు చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో బ్రాడ్బ్యాండ్ సేవలకు బడ్జెట్ లో ప్రాధాన్యమిచ్చారు. సంస్కరణలు అమలు చేసే రాష్ట్రాలకు బ్జడెట్లో అదనపు నిధులు కేటాయించారు. మూలధన వ్యయానికి వడ్డీ లేకుండా లక్షలన్న రోట్లు కేటాయించారు. నగరాల అభివృద్ధి కోసం అర్బన్ ఛాలెంజ్ ఫండ్, అంతర్రాష్ట్ర విద్యుత్ పంపిణీ కోసం కొత్త ప్రణాళిక ప్రకటించారు. దేశంలో వెనుకబడి జిల్లాల్లో వ్యవసాయానికి ప్రోత్సాహించడంతో పాటు గోదాములు, నీటి పారుదల, రుణ సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఇ, ఎగుమతులు, పెట్టుబడులతో పాటు ఆరు రంగాల్లో సమూల మార్పులు తీసుకోస్తున్నామన్నారు. పిఎం ధన్ధాన్య కృషి యోజన పేరుతో కొత్త పథకం తీసుకరావడంతో పాటు 100 జిల్లాల్లో ఈ పథకాన్ని అమలు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు లబ్ది చేకూరుతుందన్నారు. వలసలు అరికట్టడంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నామని స్పష్టం చేశారు. బిహార్లో మకానా బోర్డు ఏర్పాటు చేస్తున్నామని, కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి పెంపు రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంచుతున్నామని, పత్తి ఉత్పాదకత పెంచేందుకు స్పెషల్ మిషన్ ఏర్పాటు చేశామని, పప్పు ధాన్యాల ఉత్పత్తికి స్వయం సమృద్ధి పథకం ఏర్పాటు చేశామన్నారు. పోస్టల్ రంగానికి కొత్త జవసత్వాలు నింపడంతో పాటు ఎంఎస్ఎంఇ లకు బడ్జెట్ లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. అధిక వృద్ధి రేటు సాధిస్తున్న దేశాల్లో భారత్ ఒకటి అని నిర్మలా సీతారామన్ ప్రశంసించారు. సున్నా శాతం పేదరికమే మా లక్ష్యమని, వికాస్ భారత్లో వంద శాతం క్వాలిటీ విద్య ఉంటుందని, 2024-25లో ఎకానమీ వృద్ధి అంచనా 6.4 శాతం, 2025-26కు అంచనా 6.3-6.8 శాతానికి తీసుకెళ్తామన్నారు. సబ్ కా వికాస్కు వచ్చే ఐదేళ్లు సువర్ణవకాశం ఉంటుందన్నారు. వేం చేపట్టిన సంస్కరణలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశాలుగా మారాయని, ఆరు రంగాల్లో సమూల మార్పులు చేస్తామని, 1.7 కోట్ల మంది రైతులకు ప్రయోజనం ఉంటుందని, ఇన్ఫ్రా, మధ్యతరగతి ప్రజల వికాసమే లక్ష్యంగా ఐదేళ్ల ప్రణాళిక ఉంటుందని, పప్పుధాన్యాల కోసం ఆరు సంవత్సరాల ప్రణాళిక ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. లాజిస్టిక్ వ్యవస్థగా ఇండియన్ పోస్ట్, పోస్టల్ శాఖకు కొత్త రూపు ఇచ్చేలా ప్రణాళిక, ఈశాన్య రాష్ట్రాల్లో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమకు ప్రోత్సాహం, నేషనల్ మ్యాన్ఫ్యాక్షరింగ్ బోర్డు ఏర్పాటు చేస్తామన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కొత్త హంగులు దిద్దామని, అన్ని ప్రభుత్వ స్కూల్స్ కు బ్రాడ్బ్యాండ్ సేవలు అందిస్తున్నామని, పదేళ్లలో ఐఐటిల్లో విద్యార్థుల సంఖ్య రెట్టింపుగా మారిందని, ఐఐటి పాట్నా విస్తరణకు నిర్ణయం తీసుకున్నామని, విద్యారంగంలో ఎఐ వినియోగం తీసుకొస్తున్నామని, ఐదేళ్లలో అదనంగా 75 వేల మెడికల్ సీట్లు ఏర్పాటు చేశామని, బిహార్లో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడంతో రూ.30 వేలతో స్ట్రీట్ వెంటర్స్కు క్రెడిట్ కార్డులు ఇచ్చామని, బొమ్మల తయారీకి ప్రత్యేక పథకం రూపొందించామన్నారు. అన్ని జిల్లా ఆస్పత్రుల్లో డే-కేర్ క్యాన్సర్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు కోటి మంది గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా, 50 వేల ప్రభుత్వ పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ శిక్షణ కోసం ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ సంస్కరణలు అమలు చేసే రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు ఇవ్వడంతో పాటు 50 ఏళ్లకు వడ్డీ రహిత రుణాలు ఇస్తామని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. ఈ క్రమంలో వివిధ శాఖలకు కేటాయింపులు ఇలావున్నాయి. రక్షణ రూ. 4,91,732 కోట్లు, గ్రామీణాభివృద్ధి రూ. 2,66,817 కోట్లు,హోం రూ. 2,33,211 కోట్లు, వ్యవసాయ, అనుబంధ రంగానికి రూ. 1,71,437 కోట్లు, విద్య రూ. 1,28,650 కోట్లు,ఆరోగ్య రూ. 98,311 కోట్లు,

## బడ్జెట్కు కేబినేట్ ఆమోదం

### రాష్ట్రపతి ముర్మును కలిసి బడ్జెట్ ప్రతి అందచేత

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1:వార్షిక బడ్జెట్ 2025-26కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. పార్లమెంట్లో బడ్జెట్ను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టకు ముందు బడ్జెట్ను కేబినేట్ ఆమోదించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రధాని మోడీ అధ్యక్షతన భేటీ అయిన కేబినేట్ బడ్జ్కు ఆమోదం తెలిపింది. అంతకు ముందు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ అయ్యారు. బడ్జెట్ కాపీని రాష్ట్రపతికి ఆర్థిక మంత్రి అందించారు. అధికారులతో కలసి ఆమె స్వయంగా రాష్ట్రపతి భవన్ వెళ్లి బడ్జెట్ కాపీని అందించారు. దీంతో ఆనవాయితీగా రాష్ట్రపతి ముర్ము నిర్మలమ్మకు స్వీట్ తినిపించారు. శనివారం ఉదయం 11 గంటలకు లోక్సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టారు.



## వికసిత భారత్కు బడ్జెట్ తోడ్పాటు

### ప్రజలకు మేలు చేకూర్చేలా కేటాయింపులు
### ఉద్యోగవర్గాలకు ఊరటనిచ్చేలా ఇన్కమ్ ట్యాక్స్
### బడ్జెట్పై చంద్రబాబు హర్షం



అమరావతి,ఫిబ్రవరి1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన.. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్కు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు మేలు చేకూర్చే బడ్జెట్ ను ఆమె ప్రవేశపెట్టారని చంద్రబాబు పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్ను ప్రతిబింభించేలా బడ్జెట్ ఉందని ప్రశంసించారు. ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట లభించిందని అన్నారు. మహిళా, పేదల, యువత, వ్యవసాయదారుల సంక్షేమానికి బ్జడెట్ పెద్దపీట వేసిందన్నారు. రానున్న ఐదేళ్లలో ఆరు కీలక రంగాల్లో అభివృద్ధికి ఈ బ్జడెట్ మార్గదర్శకతం చేస్తోందన్నారు చంద్రబాబు. జాతీయ సౌభాగ్యానికి ఈ బ్జడెట్ ఓ ముందడుగు అని పేర్కొన్నారు. దేశ భవిష్యత్కు ఈ బ్జడెట్ బ్లూ ప్రింట్ లాంటిదన్నారాయన. మధ్యతరగతి వర్గానికి ట్యాక్స్ రిలీఫ్, ఈ బ్జడెట్లో వచ్చిన అదనపు ప్రయోజనం అని కేంద్ర ప్రభుత్వం నిర్ణయాన్ని ప్రశంసించారు. ఈ బడ్జెట్ ను మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నట్లు సీఎం చంద్రబాబు ప్రకటిం చారు. బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ మీద వరాల జల్లు కురిపించింది కేంద్ర ప్రభుత్వం. ప్రత్యేకంగా కేటాయి ంపులు చేసింది. పోలవరం ప్రాజెక్టుకు గతేడాది కంటే రూ.400 కోట్లు అధికంగా కేటాయించిన కేంద్ర ప్రభుత్వం.. మొత్తంగా రూ.5,936 కోట్లు ఇస్తున్నట్లు పేర్కొంది. విశాఖ పోర్టుకు కూడా గతేడాదితో పోలిస్తే రూ.445 కోట్లు అధికంగా ఇస్తున్నామని తెలిపింది. మొత్తంగా విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు కేటాయి ంచింది. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.5,936 కోట్లు, విశాఖ స్టీల్కు రూ.3,295 కోట్లు విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు, జీరో బ్జడెట్ నేచురల్ ఫార్మింగ్ కి రూ. 186 కోట్లు, ఏపీ ఆరోగ్య వ్యవస్థ ల బలోపేతానికి రూ. 162 కోట్లు, లెర్నింగ్ ట్రాన్స్ఫర్మేషన్ ఆపరేషన్ కి మద్దతుగా రూ. 375 కోట్లు ఏపీలో రోడ్లు, వంతెనల ప్రాజె క్టుకు రూ.240 కోట్లు, ఏపీ ఇరిగేషన్, లైవ్లీ హుడ్ ఇంప్రూవ్మెంట్ ప్రాజెక్టు 2వ దశకు రూ.242.50 కోట్లు కేటాయింపులు జరిగాయి.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్

### సమున్నత లక్ష్యం దిశగా బడ్జెట్ కేటాయింపులు
### ప్రధాని మోడీకి కృతజ్ఞతలు తెలిపిన పవన్ కళ్యాణ్

అమరావతి,ఫిబ్రవరి1: వికసిత్ భారత్ వైపు నడిపించేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహం ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ధన్యవాదాలు తెలిపారు. రాజకీయ అవసరాలకంటే దేశం, ప్రజలు ముఖ్యం అనే సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కనిపించిందన్నారు. రైతులు, మహిళలు, యువత, మధ్యతరగతి ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని గుర్తు చేశారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు ఉద్యోగ వర్గాలకు పెద్ద ఊరట కలిగించే అంశమన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతి వర్గాన్ని ఆర్థికంగా బలోపేతం చేస్తాయన్నారు. పీఎం ధన్ ధాన్య యోజన పథకం ద్వారా వెనుకబడిన జిల్లాల్లో వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం ఇవ్వడంతోపాటు గిడ్డంగుల నిర్మాణానికి, నీటిపారుదల వ్యవస్థ ఆధునికీకరణ, రుణ సదుపాయాల ద్వారా రైతులకు ప్రోత్సాహం లభిస్తుందన్నారు. కిసాన్ కార్డుల పరిమితి రూ.5 లక్షలకు పెంచడం స్వాగతించదగ్గ అంశమన్నారు. ఆంధ్రప్రదేశ్కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్లోనూ కొనసాగించారని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం వల్ల రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఆ ప్రాజెక్టు వేగంగా పూర్తి చేసే అవకాశం లభిస్తుందన్నారు. కేంద్రం ఇచ్చిన అవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వెల్లడించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3,295 కోట్లు కేటాయించడం ద్వారా ఎ÷-లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందని తెలిపారు.

## రాష్ట్ర ముఖ్యమంత్రికి... ఘన స్వాగతం !




కడప(విజయ సారథి):అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీతో పాటు పలు కార్యక్రమాలలో పాల్గొనేందుకు శనివారం గన్నవరం విమానాశ్రయం నుండి బయలుదేరి కడప విమానాశ్రయానికి మధ్యాహ్నం 12.22 గంటలకు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. కడప విమానాశ్రయంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్,ప్రొద్దుటూరు ఎమ్మెల్యే ఎన్. వరదరాజుల రెడ్డి, ఇంఛార్జి కడప ఆర్డీఓ సాయిశ్రీ, కడప డిఎస్పీ వెంకటేశ్వర్లు, టిడిపి జిల్లా అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, నేతలు గోవర్ధన్ రెడ్డి, హరి ప్రసాద్, ఎన్. రాఘవరెడ్డి, ఆసం రఘురామి రెడ్డి, ఇతర అధికారులు, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆప్యాయంగా అందరిని పేరుపేరున పలకరించి అన్నమయ్య లోని సంబేపల్లి కి మధ్యాహ్నం 12.30 గంటలకు హెలికాప్టర్ లో బయలుదేరి వెళ్లారు.

## దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి

### 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చేలా బడ్జెట్
### పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయి
### వికసిత్ భారత్ వైపు అడుగులు వేయిస్తుంది
### బడ్జెట్పై ప్రధాని మోడీ విశ్లేషణ

న్యూఢిల్లీ,ఫిబ్రవరి1: నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ప్రధాని మోడీ ప్రశంసలు కురిపించారు. ఎన్డీయే సర్కార్ కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి కేంద్ర బడ్జెట్ పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందించారు. దేశ అభివృద్ధి జర్నీలో ఇదొక మైలురాయి అని, 140 కోట్ల ప్రజల ఆశలు నెరవేర్చే బడ్జెట్ అని అన్నారు. అన్నిరంగాల్లో యువతకు అవకాశాలు కల్పిస్తున్నామని, పొదుపు, పెట్టుబడులు పెరుగుతాయని, వికసిత్ భారత్ వైపు బడ్జెట్ అడుగులు వేయిస్తుందని చెప్పారు. ఆదాయం పన్ను పరిమితిని రూ.12 లక్షలకు పెంచడంపై మాట్లాడుతూ, ప్రజల సేవింగ్స్ పెంచేందుకు ఉద్దేశించిందని అన్నారు. రూ.12 లక్షల వరకూ ఎలాంటి పన్నూ లేదని, అన్ని ఆదాయ వర్గాలకు పన్నులు తగ్గించారని, ముఖ్యంగా మధ్య తరగతి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చెప్పారు. సేవింగ్స్, పెట్టుబడులు, వినియోగం పెరగడంతో పాటు శీఘ్ర వృద్ధి సాధ్యమని అన్నారు. ఇలాంటి జనతా జనార్ధన్, పీపుల్స్ బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్, ఆమె టీమ్ మొత్తానికి తాను అభినందనలు తెలియజేసుకుంటున్నానని చెప్పారు. సహజంగా బడ్జెట్ అన్నప్పుడు ఖాజానా నింపేందుకు దృష్టి సారిస్తారని, ఈ బడ్జెట్ మాత్రం ప్రజల సేవింగ్, జేబులు నింపే బడ్జెట్ అని అన్నారు. సంస్కరణల పరంగా కీలకమైన చర్యలు ఇందులో తీసుకున్నామని అన్నారు. న్యూక్లియర్ ఇంధనరంగంలో ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించడం చరిత్రాత్మకమని చెప్పారు. అన్ని రంగాల్లోనూ ఉపాధి అవకాశాలకు ప్రాధాన్యత ఇచ్చిందని చెప్పారు. షిప్ బిల్డింగ్కు ఇన్ఫ్రాస్టక్చర్ రంగంలో ప్రోత్సాహం కల్పించడం వల్ల ఆత్మనిర్భర్ భారత్ మరింత ఊపందుకోనుందని, షిప్ బిల్డింగ్ రంగంలో గరిష్ట ఉపాధి లభిస్తుందని చెప్పారు. పర్యటక రంగం అభివృద్ధికి కూడా దేశంలో ఎన్నో అవకాశాలున్నాయని, 50 టూరిస్టు స్టేషన్లలో హోటళ్లు నిర్మిస్తామని తెలిపారు.



# సంపాదకీయం

ఆదివారం 02-02-2025

## వ్యవ'సాయ' మే ప్రధానం..

బడ్జెట్ గరీబ్ (పేదలు), యువత, అన్నదాత (రైతు), నారీ (మహిళలు)పై దృష్టి సారిస్తుందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామ ఈరోజు తన వరుసగా ఎనిమిదో బడ్జెట్‌ను ప్రారంభిస్తూ తెలిపారు. ఈ బడ్జెట్ వృద్ధిని వేగవంతం చేయడానికి, సమ్మిళిత అభివృద్ధిని నిర్ధారించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను కొనసాగిస్తుందని ఆర్థిక మంత్రి అన్నారు. ప్రైవేట్ రంగ పెట్టుబడులను ఉత్తేజపరచడం, గృహ మనోభావాలను పెంపొందించడం, భారతదేశంలో పెరుగుతున్న మధ్యతరగతి శక్తిని బలోపేతం చేయడం దీని లక్ష్యం అని ఆమె అన్నారు. భౌగోళిక రాజకీయ ఎదురుగాలులు ప్రపంచ వృద్ధిని నెమ్మదిస్తాయని, భారతదేశ ఆర్థిక వ్యవస్థ అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని ఆమె తన ప్రసంగాన్ని ప్రారంభించారు. భారతదేశ అభివృద్ధి ట్రాక్ రికార్డ్ ప్రపంచ దృష్టిని ఆకర్షించిందని తెలిపారు.తెలుగు కవి మరియు నాటక రచయిత గురజాడ అప్పారావు అన్న దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్ అన్న నినాదం ప్రస్తావిస్తూ సీతారామన్ బడ్జెట్ ప్రసంగం ప్రారంభించారు. వ్యవసాయం, ఎంఎస్ఎంఈల పెట్టుబడులు, ఎగుమతులు భారతదేశ అభివృద్ధి ప్రయాణాన్ని కొనసాగించే ఇంజిన్లు అని ఆమె అన్నారు. వ్యవసాయ రంగంలో, ప్రభుత్వం ప్రధాన మంత్రి ధన్ ధాన్య కృషి యోజనను చేపడుతుందని ఆమె చెప్పారు. ఈ పథకం ఉత్పాదకతను పెంచడం, పంట వైవిధ్యీకరణను స్వీకరించడం, పంచాయతీ, బ్లాక్ స్థాయిలో పంటకోత తర్వాత నిల్వను పెంచడం లక్ష్యంగా పెట్టుకుందని ఆమె చెప్పారు. ఇది నీటిపారుదలని బలోపేతం చేయడానికి మరియు రైతులకు స్వల్ప, దీర్ఘకాలిక రుణ లభ్యతను మెరుగుపరచడానికి కూడా దోహదపడుతుందని ఆమె అన్నారు కిసాన్ క్రెడిట్ కార్డుల రుణ పరిమితిని కేంద్రం పెంచింది. ఇప్పటి వరకు ఇచ్చే 3 లక్షల రూపాయలను ఐదు లక్షల రూపాయలకు పెంచుతున్నట్టు కేంద్రం తన బడ్జెట్‌లో ప్రకటించింది. భారతదేశ సాంప్రదాయ పత్తి పరిశ్రమను ప్రోత్సహించడంపై మోదీ సర్కార్ ఫోకస్ చేసింది. పత్తి ఉత్పత్తికి 5 సంవత్సరాలలో చేయూత అందించడంపై ప్రభుత్వం దృష్టిసారించింది.జిల్లాలను అభివృద్ధి చేసి వలసలను అరికట్టేందుకు దేశవ్యాప్తంగా 100 జిలాల్లోల ప్రధానమంత్రి ధన్ ధాన్య కృషి యోజన పెట్టబోతున్నట్టు ఆర్థికమంత్రి ప్రకటించారు. దీని ద్వారా 17 కోట్ల మంది రైతులకు ప్రయోజనం లభించనుంది. ప్రజలకు తక్కువ ధరకే ఎరువులు అందించేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఈశాన్య రాష్ట్రాల్లో కేంద్రం మూడు యూరియా ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్టు నిర్మల సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. ఈసారి చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలతో పాటు స్టార్టప్‌లపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. వారి కోసం కేంద్రంలో ప్రత్యేక ఫండ్ పెట్టనుంది. ఎంఎస్ఈలు, స్టార్టప్‌లకు గరిష్టంగా 20 కోట్ల రుణాలు ఇవ్వనుంది. వారికి సైతం కిసాన్ క్రెడిట్ కార్డ్ తరహాలో ప్రత్యేక క్రెడిట్ కార్డులు జారీ చేయాలని చూస్తున్నట్లు కేంద్ర మంత్రి నిర్మల పేర్కొన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన ఎనిమిదవ బడ్జెట్ ప్రసంగంలో ఐదు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో అదనంగా 6,500 సీట్లు క్రియేట్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఎమి పాట్నాను విస్తరిస్తున్నట్లు తెలిపారు. "గత 10 సంవత్సరాల్లో 23 ఎమిలలో మొత్తం విద్యార్థుల సంఖ్య 65,000 నుంచి 1.35 లక్షలకు 100 శాతం పెరిగింది. 2014 తర్వాత ప్రారంభించిన 5 ఎమిల్లో 6,500 మంది విద్యార్థులకు విద్యను సులభతరం చేయడానికి అదనపు మౌలిక సదుపాయాలు కల్పించాం. " అని సీతారామన్ చెప్పారు. ఎమి, పాట్నాలో హాస్టల్, ఇతర మౌలిక సదుపాయాల సామర్థ్యాన్ని కూడా విస్తరిస్తామన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ప్రభుత్వ మాధ్యమిక పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తామని సీతారామన్ చెప్పారు. పాఠశాలలు, ఉన్నత విద్య కోసం భారతీయ భాషా పుస్తకాల డిజిటల్ రూపాన్ని అందించడానికి ప్రభుత్వం 'భారతీయ భాషా పుస్తక్' పథకాన్ని ప్రారంభిస్తుందని ఆమె తెలిపారు500 కోట్ల వ్యయంతో విద్య కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌లో ఎక్సలెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు సీతారామన్ ప్రకటించారు. 2023లో వ్యవసాయం, ఆరోగ్యం, స్థిరమైన నగరాల కోసం కృత్రిమ మేధస్సులో మూడు అత్యుత్తమ కేంద్రాలను ఆమె ప్రకటించారు.రాబోయే ఐదు సంవత్సరాల్లో ప్రభుత్వం వైద్య కళాశాలలు, ఆసుపత్రుల్లో 75,000 సీట్లు పెంచే లక్షంతో అదనంగా 10,000 సీట్లు యాడ్ చేయనుంది. "మా ప్రభుత్వం పదేళ్లలో దాదాపు 1.1 లక్షల యుజి, పిజి వైద్య విద్య సీట్లు పెంచారు. ఇది 130 శాతం పెరుగుదల" అని ఆమె చెప్పారు.కొత్త పన్ను విధానంలో రూ. 12 లక్షల వరకు ఆదాయంపై పన్ను ఉండదని సీతారామన్ ప్రకటించారు. "అన్ని పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం చేకూర్చేలా బోర్డు అంతటా స్లాబ్‌లు, రేట్లు మారనున్నాయి." అని ఆర్థిక మంత్రి చెప్పారుకొత్త ఆదాయపు పన్ను పరిధిలోకి వచ్చే వారికి ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఉపశమనాన్ని ప్రకటించారు. రూ. 12 లక్షల వరకు (నెలకు సుమారు రూ. 1 లక్ష) ఆదాయం ఉన్న వ్యక్తులను ఆదాయపు పన్ను నుంచి మినహాయింపు ఇచ్చారు. జీతం పొందే పన్ను చెల్లింపుదారులకు, రూ. 75,000 స్టాండర్డ్ డిడక్షన్ కారణంగా ఈ పరిమితిని రూ. 12.75 లక్షలకు పెంచారు. "మధ్యతరగతిపై పన్ను భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది, దీని వల్ల చేతుల్లో ఎక్కువ డబ్బు ఉంటుంది." అని ఆర్థిక మంత్రి సీతారామన్ పార్లమెంటులో మాట్లాడుతూ చెప్పారు. గృహ వినియోగం,ప్రభావాన్ని చూపుతుందన్నారు. తగ్గించిన స్లాబ్ రేట్లతోపాటు, సాధారణ ఆదాయంలో రూ.12 లక్షల వరకు సంపాదించే వ్యక్తులకు పన్ను నుంచి మినహాయింపు పొందుతారు. ఫలితంగా ఈ ఆదాయంలో ఉన్న పన్ను చెల్లింపుదారులు ఎటువంటి ఆదాయపు పన్ను చెల్లించాల్సిన అవసరం లేదు.

# కేంద్ర బడ్జెట్‌పై నేతల రియాక్షన్ ఎలా ఉందంటే...



హైదరాబాద్, ఫిబ్రవరి 1: లోక్‌సభలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను వార్షిక బడ్జెట్‌ను (ఃబీటణవబి 2025) ప్రవేశపెట్టారు. కేంద్ర బడ్జెట్‌పై రాష్ట్రానికి చెందిన పలు పార్టీల నేతలు స్పందించారు. ఒక్కో నేత ఒక్కో విధంగా బడ్జెట్‌కు సంబంధించి మాట్లాడారు. బీజేపీ నేతలు బడ్జెట్ అద్భుతమని కొనియాడగా, బీఆర్ఎస్ నేతలు తెలంగాణకు మరోసారి అన్యాయం చేశారని మండిపడ్డారు. ఇక కాంగ్రెస్ నేతలు అయితే బడ్జెట్‌పై తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ బడ్జెట్ బీహార్, ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టినట్టు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు.

**వారిని దృష్టిలో పెట్టుకునే బడ్జెట్: మల్లు రవి**



ఢిల్లీ, బీహార్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కేంద్ర బడ్జెట్ తయారు చేసినట్టు ఉందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. ఐదు సార్లు బడ్జెట్‌లో బీహార్ అంశాలను ప్రస్తావించారన్నారు. బడ్జెట్‌లో తెలంగాణ అంశం కానీ పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు గురించి మాట్లాడ లేదని తెలిపారు. విభజన హామీలు, ట్రైబల్ యూనివర్సిటీ గురించి చెప్పలేదని.. ఈ ప్రభుత్వం వ్యాపారస్తుల ప్రభుత్వం అంటూ వ్యాఖ్యలు చేశారు. భారతదేశంలో అతిపెద్ద సమస్య నిరుద్యోగం అని.. నిరుద్యోగం అంశాన్ని ఎక్కడ కూడా చెప్పలేదన్నారు. నిత్యావసర వస్తువుల గురించి పెద్ద పెద్ద మాటలు మాట్లాడిన మోదీ ఎక్కడా ఇప్పుడు ఆ అంశాన్ని చెప్పలేదని విమర్శించారు. రైతులు, పేద వారి గురించి ఎక్కడా మాట్లాడలేదని ఎంపీ మల్లు రవి అన్నారు.

**రైతులు ఉన్నది ఏడు కోట్లేనా: ఎంపీ రామసహాయం రఘురాం**



ఈ బడ్జెట్ ఢిల్లీ, బీహార్ ఎన్నికల రాష్ట్రం కొరకు పెట్టినట్టుందని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. బీహార్ రాష్టానికి మకాన బోర్డు ఏర్పాటు చేస్తామని బడ్జెట్‌లో చెప్పారని.. తెలంగాణకు ఎప్పటి నుంచో రెండో ఎయిర్ పోర్ట్ అడిగామని గుర్తుచేశారు. రాష్టానికి బడ్జెట్‌లో ఇచ్చింది అంటూ ఏమి లేదన్నారు. దేశంలో 7 కోట్ల మంది మాత్రమే రైతులు ఉన్నారా అందరికీ ఎందుకు కిసాన్ క్రెడిట్ కార్డు ఇవ్వరని ప్రశ్నించారు. తెలంగాణలో భద్రాచలంకు నిధులు ఎందుకు ఇవ్వరని ఎంపీ ప్రశ్నించారు.

**దక్షిణాది రాష్ట్రాలపై చిన్న చూపు: ఎంపీ కిరణ్ కుమార్**



ఈ బడ్జెట్ బీహార్, ఢిల్లీ ఎన్నికల కోసం పెట్టినట్టు ఉందని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. ఉడాన్ స్కీమ్ కింద ఎయిర్ పోర్టులు పెంచుతామని అంటున్నారని.. విమానం టిక్కెట్లపై నియంత్రణ ఉండాలని.. అది లేకుండా ఎయిర్ పోర్టులు పెంచుతామని అంటున్నారన్నారు. ఢిల్లీ గద్దెను దక్కించుకునే ఉద్దేశం చాలా స్పష్టంగా కనిపించిందని తెలిపారు. దక్షిణాది రాష్ట్రాలను బీజేపీ చిన్నచూపు చూస్తోందని విమర్శించారు. తెలంగాణ చాలా కీలకమైన రాష్ట్రం తెలంగాణ నుంచి కేంద్రానికి నిధులు ఎక్కువగా వస్తున్నాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గతంలో కేంద్రంలో అందరి మంత్రులను కలిసి తెలంగాణకు ప్రాముఖ్యత కల్పించాలని కోరారన్నారు. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రి అనే ఆలోచన నుంచి బయటకు రావాలని.. ఆయన ఈ దేశానికి ప్రధానమంత్రి అని తెలిపారు. గుజరాత్ వ్యాపారస్తులకు అనుగుణంగా బడ్జెట్ ప్రతిపాదనలు ఉన్నాయని ఎంపీ చామల కిరణ్ కుమార్ అన్నారు.

**అట్టర్ ఫ్లాప్ బడ్జెట్: ఎంపీ వంశీ**



కేంద్ర బడ్జెట్ అట్టర్ ఫ్లాప్ బడ్జెట్ అని కాంగ్రెస్ ఎంపీ గడ్డం వంశీ అన్నారు. రాజకీయం కొరకు బడ్జెట్ ప్రవేశపెట్టారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రాన్ని బడ్జెట్‌లో నిర్లక్ష్యం చేశారని.. బడ్జెట్‌లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. తాము ఎన్నో డిమాండ్లు, ప్రతిపాదనలు పెట్టామన్నారు. చాలా బాధాకరంగా ఉందన్నారు. యువత ఉద్యోగ, ఉపాధి లేకుండా కష్టపడుతున్నారన్నారు. అంబానీ, అదానికి కొత్త కొత్త బిజినెస్‌లు దక్కే విధంగా కనిపిస్తున్నాయన్నారు. సింగరేణికి సోలార్ ప్రాజెక్టు, క్లీన్ టెక్ ఎన్నో ప్రతిపాదనలు తాము ఆర్థిక మంత్రికి గతంలో ఇచ్చామని తెలిపారు. దళితులకు పన్నుల్లో ప్రత్యేక రాయితీ ఇవ్వాలని ఎంపీ గడ్డం వంశీ డిమాండ్ చేశారు.

**ఇది డ్రీమ్ బడ్జెట్: కిషన్ రెడ్డి**



పేదలు, మధ్యతరగతి ప్రజలు, రైతుల సంక్షేమానికి బాటలు వేస్తూనే.. అన్ని వర్గాలకు సమన్యాయం చేసే 'డ్రీమ్ బడ్జెట్' ఇది అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. వికసిత్ భారత్ లక్ష్యాలను చేరుకునేలా రూపొందించిన బడ్జెట్ అని అన్నారు. వ్యక్తిగత ఇన్ కమ్ టాక్స్ పరిధిని 12 లక్షలకు పెంచడం చాలా పెద్ద నిర్ణయమని తెలిపారు. ఎమ్ఎస్ఎమ్ఈ, చిన్న పరిశ్రమలకు బడ్జెట్ ఆపన్నహస్తాన్ని అందించిందన్నారు. రాష్ట్రాల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ.. సహకార సమాఖ్య స్ఫూర్తిని గౌరవించిన బడ్జెట్ ఇది అని అన్నారు. అన్ని సంక్షేమ పథకాలకు నిధులను పెంచడం అభినందనీయమన్నారు. ప్రధానమంత్రి మోదీ, ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్‌కు ధన్యవాదాలు తెలియజేశారు కేంద్రమంత్రి.

**ఇది అద్భుతమైన బడ్జెట్: బండి సంజయ్**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ దేశ గతినే మార్చే అద్భుతమైన బడ్జెట్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. పేద, మధ్య తరగతి, యువత, రైతు సంక్షేమ బడ్జెట్ అని తెలిపారు. రూ.12 లక్షల వరకు పన్ను మినహాయింపు విప్లవాత్మకమని చెప్పుకొచ్చారు. తెలంగాణ సహా దేశంలోని ఒక్కో ఉద్యోగికి రూ.80 వేల వరకు ఆదా అవుతుందన్నారు. గత 75 ఏళ్లలో మునుపెన్నడూ లేనివిధంగా మధ్యతరగతికి అనుకూలమైన బడ్జెట్ ఇది అంటూ బండి సంజయ్ అన్నారు.

**దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లుగా బడ్జెట్: హరీష్ రావు**



2025-26 బడ్జెట్ తన రాజకీయ అవసరాలే ఉపయోగించుకున్నది తప్ప, దేశ సమ్మిళిత వృద్ధిని ఏమాత్రం పట్టించుకున్నట్లు లేదని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. ఎన్నికలు ఉన్న రాష్ట్రాలకు పెద్ద మొత్తంలో వరాలు ప్రకటించి, ఎన్నికలు లేని రాష్ట్రాల పట్ల వివక్ష చూపడం సరికాదన్నారు. దేశమంటే మట్టి కాదోయో దేశమంటే మనుషులోయ్ అంటూ ప్రసంగించిన నిర్మల సీతారామన్.. దేశమంటే కొన్ని రాష్ట్రాలే అన్నట్లు బడ్జెట్ ప్రవేశ పెట్టడం బాధాకరమన్నారు. మొదటి నుంచి ఇదే దోరణిని ప్రదర్శిస్తూ రాజకీయ అవసరాలు తీర్చుకుంటోందని కేంద్ర ప్రభుత్వం అంటూ హరీష్ వ్యాఖ్యలు చేశారు.

**పేరుకే తెలుగు పడుచు.. కానీ: జగ్గారెడ్డి**



కేంద్ర ప్రభుత్వం పెట్టిన 50 లక్షల కోట్ల బడ్జెట్ పెట్టారని... కానీ తెలంగాణ రాష్టానికి, ప్రజలకు ఎలాంటి కేటాయింపులు లేవని కాంగ్రెస్ నేత జగ్గా రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రజలు కోరుకున్నట్టు బడ్జెట్‌లో కేటాయింపులు లేకపోవడం నిరాశకు గురిచేసిందన్నారు. తెలంగాణ నుంచి ప్రజలు కట్టే పన్నులు ఏడాదికి లక్ష కోట్లు అని తెలిపారు. తెలుగు రాష్ట్రాల ఆడబిడ్డలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించకపోవడంతో ఒక ప్రశ్నగా మిగిలిపోయారన్నారు. తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలను గెలిపించారని.. దీంట్లో ఇద్దరు కేంద్ర మంత్రులు అయ్యారని తెలిపారు. నిర్మలా సీతారామన్...పేరుకే తెలుగు ఆడపడుచు అని.. తెలంగాణకు ప్రత్యేక నిధి కేటాయించకోవడం ఆమె రాజకీయ బలహీనురాలిగా భావిస్తున్నామన్నారు. అందుకే తెలంగాణకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించలేకపోయారని వ్యాఖ్యలు చేశారు. ఇది దేశ బడ్జెట్‌లా లేదని.. బీహార్ ఎన్నికల బడ్జెట్‌గా కనపడుతోందని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# మందు ముట్టుకుంటే షాక్

నిజామాబాద్, ఫిబ్రవరి 1, మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

# డాలర్ కాదంటే... వంద శాతం ట్యాక్స్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 1, )అమెరికా ఫస్ట్ అంటూ దూకుడు కంటిన్యూ చేస్తున్నారు యూఎస్ ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్. అక్రమ వలసలపై ఉక్కుపాదం మోపిన ట్రంప్.. ఇప్పుడు ఉరిమి.. ఉరిమి బ్రిక్ దేశాలపై గురిపెట్టారు. రావొచ్చు.. పోవచ్చు.. వ్యాపారం చేసుకోవచ్చు. కానీ మారకం మాత్రం డాలర్లలో ఉండాలి. మీ దేశం.. మీ కరెన్సీ.. అమెరికాలో ఎగుమతులు, దిగుమతులకు సంబంధించి లావాదేవీలు మాత్రం పక్కాగా డాలర్లలోనే జరగాలని అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ స్పష్టం చేశారు. కాదు.. కూడదంటే వంద శాతం సుంకం తప్పదంటూ బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ బెల్ ఇచ్చారు.బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, సౌతాఫ్రికా.. బ్రిక్స్ కూటమి ఏర్పడి 16 ఏళ్లు. ఆ తరువాత ఇండినేషియా, ఇరాన్, ఇథోపియా, అరబ్ ఎమిరేట్స్ వంటి దేశాలు బ్రిక్స్‌లో చేరాయి. 2023లో జరిగిన బ్రిక్స్ సమావేశంలో రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ డాలర్ డామినేషన్‌కు కళ్లెం వేసేలా ఓ కీలక ప్రతిపాదన చేశారు. అప్పటి సూచనపై ఇప్పుడు ట్రిగ్గర్ ఎక్కు పెట్టారు అగ్రరాజ్యాధినేత డొనాల్డ్ ట్రంప్. అమెరికాతో వాణిజ్య బంధాన్ని కొనసాగించాలంటే, ట్రేడింగ్ డాలర్లలోనే జరగాలని మెలిక పెట్టనే పెట్టేశారు ట్రంప్. అమెరికన్ డాలర్‌ను పక్కన పెట్టాలని చూసే దేశాలు ఆర్థికంగా అల్లకల్లోలం కాకతప్పదని డైరెక్ట్‌గా హెచ్చరిస్తున్నారు. ఇక, ఇప్పటికే ఇమిగ్రేషన్ విషయంలో ట్రంప్ కొత్త విధానాలు హడలెత్తిస్తున్నాయి. గోరుచుట్టపై రోకలిపోటులా ట్రంప్ ఇప్పుడు వాల్డ్ ట్రేడ్‌లో అమెరికన్ డాలర్ ఆధిపత్యం ఉండాలని పట్టుబడుతున్నారు. ముందు ముందు భారత్‌తో మనోడి వ్యవహారం ఎలా వుంటుందనే ఆందోళన మొదలైంది..!మళ్లీ వచ్చాడా.. ఇక సచ్చామే.. అని కొందరు భయపడినట్టుగానే కఠిన నిర్ణయాలతో తన మార్క్ చాటుకుంటున్నారు డొనాల్డ్ ట్రంప్. వస్తూ వస్తూనే సంచలన ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లను పాస్ చేసేశారు. ఇప్పుడు ఏకంగా బ్రిక్స్ దేశాలకు వార్నింగ్ ఇచ్చారు. ఇక బ్రిక్స్ నుంచి ఎలాంటి రియాక్షన్ వుంటుందో చూడాలి..!

# కరీంనగర్ టూ హైదరాబాద్ రైల్వే లైన్ క్లియర్

కరీంనగర్, ఫిబ్రవరి 1తెలంగాణలో కనెక్టివిటీని పెంచడానికి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రాజెక్టులను చేపడుతోంది. దీంట్లో భాగంగానే మానేరు నదిపై బ్రిడ్జ్‌ను నిర్మించనున్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించినట్టు.. దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు రావడం చాలా ఈజీ.కరీంనగర్‌ను సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది.ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతు న్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోంది మనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. సిద్దిపేట వరకు రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిద్దిపేట? సిరిసిల్ల మధ్య పనులు జరుగుతున్నాయి. రైలు సిరిసిల్లకు చేరుకోవాలంటే మానేరు నదిని దాటాలి. సిరిసిల్ల శివారులోనే రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. అక్కడికి చేరుకునే మార్గానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ.అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు.. గతంలో గరిష్ట నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకుని.. అంతకంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకు డిజైన్ చేశారు. నదీ తీరంలో ఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బంది కాకుండా ఈ వంతెనను నిర్మించనున్నారు.ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -చీఎవ విడుతలో 40 మనీది బాలకార్మికులకు విముక్తి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

భద్రాద్రి,బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ -చీఎ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు.ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు.ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ -చీఎ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగింది.ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించడమైనదని తెలిపారు.ఇందులో 33 మంది మగ పిల్లలు,ఏడుగురు బాలికలు ఉన్నారని తెలిపారు.ఈ 40 మందిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని తెలిపారు.

# నేడు ప్రపంచ చిత్తడినేలల దినోత్సవం

చిత్తడినేలలు అనే పదం విన్నవారే తక్కువ . ఇక ఆ చిత్తడినేలల ప్రాముఖ్య గురించి తెలిసిన వారు బహు తక్కువ . దాను ఫలితమే అతి వేగంగా అంతరించిపోతున్న చిత్తడినేలలు , భౌగోళికపరంగా , జీవ వైవిధ్య పరంగా చిత్తడినేలలు ఎంతో కీలకమైనవి . సముదర తీరప్రాంతాలలొనైనా , నదుల ప్రాంతాలలొనైనా సంవత్సరం లో అధిక కాలము నీరు నిలిచివుండి , తోతు తక్కువగా ఉండే ప్రదేశాలను చిత్తడి నేలలు గా పిలుస్తారు . మంచినీటి , ఉప్పునీటి సరస్సులు , మడ అడవులలు కలిగిన సాగర సంగమ ప్రాంతాలు , బురద కయ్యలు , ఉప్పునీటి కయ్యలు , ప్రవాహాలు కలిగిన ప్రాంతాలు వంటివన్నీ చిత్తడి నేలల కిందకే వస్తాయి .జలవనరులు మానవాళి మనుగడకు ఎంతో కీలకం . అందుకే మానవ సంస్కృతి నదీ తీరాలలోనే విలసిల్లినది . సింధు , గంగానది , కృష్ణానదీ , గోదావరీ నదీతీరాలలోనే విలసిల్లినది . నేడు మహానగరములు గా భాసిల్లుతున్న కలకత్తా , ముంబయి , చెన్నై , టొకియో, న్యూయార్క్ వంటివన్నీ జలవనరుల ఆధారముగా ఎదిగినవే , అన్ని దిక్కులనుండి అక్కడికి ప్రజలను ఆకర్షించడానికి మూలము ఆ నగరాల ఆర్థికసంపద అయితే , ఆ ఆర్థిక సంపదను అందించినది ఆ ప్రాంతాలలో ఉన్న చిత్తడి నేలలే . ఒక ప్రాంత ఆర్థికవ్యవస్థలో చిత్తడి నేలలు కీలక పాత్ర వహిస్తాయి. సముద్రతీరం లో ఉన్న చిత్తడినేలలు ఆ ప్రదేశానికి స్థిరత్వాన్నిస్తాయి . అలల తాకిడికి ఆ ప్రాంతం దెబ్బతినకుండా రక్షిస్తాయి . నదులప్రాంతం లో అయితే




చిత్తడినేలలు వరదముంపుల నుండి రక్షిస్తాయి . చిత్తడినేలలు అనేక వందల రకాల మొక్కలు , జంతువులకు మెరుగైన ఆశ్రయాన్నిస్తాయి .చేపలు , రొయ్యలు వంటి అనేక నీటిజాతులకు గుడ్లు పెట్టేందుకు , పిల్లలు ఎదిగేందుకు సౌకర్యము కల్పిస్తాయి . ఆయా ప్రాంతాలలో ఉండే నీటి నాణ్యతను పెంచడంలోనూ చిత్తదినేలలు పాత్ర వహిస్తాయి. ఆ ప్రదేశాలలోకి వదలబడిన కాలుష్యకారకాలను గ్రహిస్తాయి. ఇన్ని లాభాల్ని అందించే చిత్తడి నేలల విలువను డబ్బు రూపం లో లెక్కకడితే కొన్ని లక్షలకోట్ల రూపాయల్లో ఉంటుంది . నీటికి , భూమికి అనుసంధాన ప్రాంతంగా ఉండే ఈ చిత్తడినేలల ప్రాముఖ్యతను అర్థము చేసుకోలేకపోయిన ప్రజలు తమ ఆవాసాల విస్తరణలో చిత్తడి నేలలను మింగేయసాగారు . ముంబయి నగరం ఈ స్థాయికి విస్తరించిందంటే దానివెనక మాయమయిన చిత్తడి నేలలనేకము ఉన్నాయి . చిత్తడి నేలలు ఆక్రమించి , మట్టితో కప్పి తమ భవన నిర్మాణానికి వాడుకోవడం మొదలు పెట్టేరు . ఒకప్పుడు చిత్తడి నేల ఆడవులుగా ఉన్న ముంబయి ప్రాంతం లో నేడు కాంక్రీటు భవనాలు నిలిచాయి . ఇది కేవలము మనదేశానికి సంబంధిన సమస్యకాదు . ప్రపంచవ్యాప్తం గా పారిశ్రామిక అభివృద్ధితో తరిగిపోతున్న చిత్తినేలలను గుర్తించి అంతర్జాతీయ వేదిక ఒక ప్రత్యేక సదస్సును ఏర్పాటు చేసింది .1971 ఫిబ్రవరి 02 న చిత్తడి నేలల మీద ప్రపంచ దృష్టి మళ్ళించే సదస్సు ఇరాన్ దేశములో రామ్‌సార్ పట్టణములో జరిగింది . కాస్పియన్ సముద్రతీరం మీదున్న అ రామ్‌సార్ జరిపిన చర్చల ఫలితం గా ప్రపంచం లోని దేశాలన్నీ తమ తమ దేశాల్లోని కీలక చిత్తడి నేలలను గుర్తించి వాటి పరిరక్షణ కు అవసరమైన చర్యలు చేపట్టాలని తీర్మాణము చేసారు . ప్రత్యేక చట్టాలతో వాటిని రక్షించాల్సిన భాద్యత ప్రభుత్వాలపైన పెట్టింది . అయినా చిత్తడి నేలల మీద దృష్టి 1997 వరకు కేంద్రీకరించబడలేదు .తొలిసారిగా ప్రపంచ చిత్తడినేలల దినోత్సవాన్ని 1997 లో ఫిబ్రవరి 02 న జరిపారు . నాటి నుండి ప్రతియేటా ఈ దినోత్సవం జరుగుతోంది . ఒక్కొక్క సంవత్సరము ఒక కొత్త అంశం మీద దృష్టి పెడుతూ ఈ దినోత్సవాన్ని జరుపుతున్నారు .

## తెలుగు సినీ ఇండస్ట్రీలో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం ఏర్పరచుకున్నా నటుడు డైరెక్టర్ కళాతపస్వి కె.విశ్వనాథ్

-నేడు ఆయన వర్ధంతి



కళాతపస్వి కె.విశ్వనాథ్ దర్శకుడుగానే కాకుండా నటుడుగా కూడా తెలుగు సినీ చరిత్రలో తనకంటూ ఒక ప్రత్యేకమైన పేజీలను ఏర్పరచుకున్నారు.. విశ్వనాథ్ గారి పూర్తి పేరు కాశీనాధుని విశ్వనాథ్.. ఈయన గుంటూరు జిల్లా రేపల్లెలో 1930 ఫిబ్రవరి 19న జన్మించారు. ఇక ఈయన విద్యాభ్యాసం మొత్తం అక్కడే హిందూ కాలేజీలో చదివారట. మొదట వారాహి స్టూడియోలో సౌండ్ ఆర్టిస్టుగా తన కెరీర్ ను మొదలుపెట్టిన ఈయన టాలెంట్ను నాగేశ్వరరావు గారు గుర్తించి ఆత్మగౌరవం అనే సినిమాతో డైరెక్టర్ గా అవకాశాన్ని కల్పించారు. ఆ తర్వాత ఈయన కెరియర్లో మలుపు తిప్పిన చిత్రం సిరిసిరిమువ్వ దీంతో ఈయన ప్రతిభ బయటికి వచ్చిందని చెప్పవచ్చు ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెలుగు తెరకు అందించారు విశ్వనాథ్ గారు.తెలుగు చిత్ర పరిశ్రమకు ఇంతటి గుర్తింపు తెచ్చిన విశ్వనాథ్ 50కుపైగా చిత్రాలకు దర్శకత్వం వహించారు. భారతీయ సంస్కృతికి చిహ్నమైన శాస్త్రీయ కళలను కథలుగా ఎన్నో అద్భుతమైన చిత్రాలను తెరకెక్కించారు ఈయన. జాతీయ పురస్కారం గెలుచుకొని తెలుగు సినీ పరిశ్రమలోనే ఒక చరిత్రను సృష్టించారు. ఈయన కెరియర్లు స్వాతిముత్యం స్వయంకృషి శుభలేఖ తదితర చిత్రాలు అందర్నీ ఆలోచింపజేసేలా కనిపిస్తూ ఉంటాయి. 2016లో ఈయన దాదాసాహెబ్ ఫాల్కే పురస్కారం అందుకున్నారు.. 1992లో రఘుపతి వెంకయ్య పురస్కారంతోపాటు పద్మశ్రీ అవార్డును కూడా అందుకోవడం జరిగింది. ఈయన 92 సంవత్సరాల వయస్సు లో పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు ఫిబ్రవరి 2, 2023 గురువారం రోజున హైదరాబాదులోని ఒక ప్రముఖ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ రాత్రి ఈయన మరణించారు.

## 90 గజాల స్థలం రూ.35 వేలు

### కొత్త రకం మోసానికి దారులు

హైదరాబాద్,ఫిబ్రవరి 1, హైదరాబాద్‌లో భూముల ధరలు ఏ స్థాయిలో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. చదరపు గజం లక్షపైనే ఉంటుంది. మెయిన్ సిటీలో అయితే గజం 3-4 లక్షలకు పైగా ఉంటే.. నగర శివారు ప్రాంతాల్లోనూ గజం 50 వరకు ఉంటుంది. అలాంటింది హైదరాబాద్ నగరంలో తక్కువ ధరకే ప్లాట్లు. అది కూడా 90 గజాల స్థలం రూ.35 వేలు మాత్రమే. ఈ మాటలకు ఆకర్షితులైన చాలా వేల మంది ప్లాట్లు కొనుగోలు చేశారు. తక్కువ ధరకే ప్లాట్లు వస్తుండటంతో ఎగబడి కొన్నారు. తీరా అసలు విషయం తెలిసి ఖంగుతున్నారు.హైదరాబాద్-విజయవాడ హైవే మార్గంలోని ఆటోనగర్ హయత్ నగర్ మధ్య హరిణ వనస్థలి పార్కు ఉంది. కొన్ని వందల ఎకరాల్లో ఆ పార్కు విస్తరించి ఉంది. సమీప ప్రాంతంలో గజం రూ. 50 వేల నుంచి లక్ష వరకు పలుకుతోంది. ఆ పార్కుపై కన్నేసిన కొందరు కేటుగాళు కబ్జా చేశారు. దాదాపు 582 ఎకరాల పార్కు స్థలాన్ని అక్రమంగా కబ్జా చేసి అమాయకులకు విక్రయించారు.

హరిణ వనస్థలి పార్కున్న భూమి మె?త్తం ప్రైవేటు పట్టాభూమి అంటూ తప్పుడు పత్రాలు సృష్టించారు. 1336 ఫసలీ రికార్డుల ప్రకారం హైదరాబాద్ నగరానికి చెందిన హనీఫాబీ అనే మహిళను ఆ భూములకు కస్టోడియన్‌గా నమ్మించారు. ఈ భూముల్లో కొన్నింటిని ఫారెస్ట్ డిపార్ట్‌మెంటుకు లీజుకు ఇచ్చినట్లు చెప్పారు. అయితే ఫారెస్ట్ అధికారులు ఆ భూములు వెనక్కి ఇవ్వకుండా వారే కబ్జా చేశారంటూ నమ్మించారు. ఈపత్రాలను చాలా మంది అమాయకులకు చూపించి విక్రయిం చారు.హరిణ వనస్థలి పార్కులోనూ, పార్కు వెలుపల స్థలమంతా తమదేనంటూ మోసాలకు పాల్పడుతున్నారు. 90 గజాల స్థలం రూ.35 వేలకు విక్రయిస్తుండటంతో.. తక్కువ ధరకే ఖరీదైన ప్రాంతంలో స్థలం వస్తుందంటూ వేలమంది ప్లాట్లు కొనుగోలు చేశారు. ఈ రెండు, మూడేళ్ల కాలంలోనే సుమారు 50 వేల ప్లాట్లు విక్రయించినట్లు తెలిసింది. ఈ మేరకు రంగంలోకి దిగిన అధికారులు నిందితులపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అడ్వొకేట్ జిలానీ, యూసఫ్‌ఖాన్ అనే వ్యక్తులను అరెస్టు చేశారు. కాగా, ప్లా?ట్లు కొనుగోలు చేసిన ప్రజలు లబోదిబోమంటున్నారు. తక్కువ ధరకే వస్తున్నాయని కదా అని రెండు, మూడు ప్లా?ట్లు కొన్నామని.. ఇప్పుడు తమ పరిస్థితి ఏంటని వాపోతున్నారు. అయితే మరీ ఇంత అమాయకత్వం, అత్యాశ పనికిరాదని.. లక్షలు విలువ చేసే స్థలాన్ని రూ.35 వేలకు విక్రయిస్తే ఎలా కొనుగోలు చేశారని ప్రశ్నిస్తున్నారు.

## కుటుంబ సర్వే, ఎస్సీ వర్గీకరణపై లిస్ట్ రెడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 1,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేతో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ఈ అంశాలకు సంబంధించిన నివేదికలు రాబోతున్నాయని చెప్పారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని ప్రకటన చేశారు.రాష్ట్రంలో విజయవంతంగా పూర్తి చేసిన కుల గణన (సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే 2024) తో పాటు ఎస్సీ వర్గీకరణ అంశంపై శాసనసభలో చర్చకు పెట్టనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఫరూక్‌నగర్ మండలం మొగిలిగిద్ద ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడారు. ఈ సందర్భంగా ఈ రెండు అంశాలపై కీలక ప్రకటన చేశారు.ఫిబ్రవరి 2 వ తేదీన కుల గణన నివేదిక రాబోతోందని రేవంత్ రెడ్డి చెప్పారు. అలాగే ఎస్సీ వర్గీకరణపై నియమించిన ఏకసభ్య జ్యుడీషియల్ కమిషన్ కూడా నివేదిక ఇవ్వబోతోందని పేర్కొన్నారు. ఈ రెండు అంశాలపై శాసనసభలో చర్చిస్తామని స్పష్టం చేశారు.బ్రిటిషర్ల కాలంలో జరిగిన కులగణన ఆ తర్వాత జరగలేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఎంత మంది ప్రధానమంత్రులు, ముఖ్యమంత్రులు మారినా వెనుకబడిన తరగతుల వారి లెక్కలు తేల్చలేదని చెప్పుకొచ్చారు. ఈ విషయంలో తమ ప్రభుత్వం ఇంటింటికి వెళ్లి బీసీల లెక్కలు తేల్చిందని పేర్కొన్నారు.తెలంగాణ వ్యాప్తంగా గతేడాది నవంబర్ లో సమగ్ర కుటుంబ సర్వేను చేపట్టిన సంగతి తెలిసిందే. నవంబర్ 8వ తేదీ వరకు కుటుంబాలను గుర్తించి గృహాలకు స్టిక్కర్లు అంటించారు. అనంతరం ఇంటింటి సర్వే చేపట్టారు. ఓ వైపు సర్వే కొనసాగుతుండగానే మరో వైపు సేకరించిన సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో డేటాను ఎంట్రీ పూర్తి చేస్తూ వచ్చారు.ఇక డేటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు దొర్లకుండా తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం స్పష్టం చేస్తూ వచ్చింది. ఎలాంటి తప్పులకు అవకాశం ఇవ్వొద్దని సూచించింది.

## పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్



హైదరాబాద్,ఫిబ్రవరి 1, తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది.ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది.మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది.మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు.అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

## వచ్చే నెలలో వరంగల్ ఆస్పత్రి ప్రారంభం..

### వడివడిగ పనులు

వరంగల్, ఫిబ్రవరి 1, తెలంగాణ రాష్ట్రానికి వరంగల్‌ను రెండో రాజధానిగా అభివృద్ధి చేసేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రకాలుగా కృషి చేస్తోంది. ఈ మేరకు.. అన్ని రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రవాణా సౌకర్యాలపై ఫోకస్ పెట్టిన ప్రభుత్వం.. రైల్వేలైన్లు, రోడ్డు మార్గాల నిర్మాణంపై కసరత్తు చేస్తోంది. మరోవైపు.. మామునూరు ఎయిర్‌పోర్టు పనుల్లో వేగం పెంచింది. ఇక.. వరంగల్‌లో వైద్యరంగాన్ని కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేయాలని ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్రమంలోనే.. వరగంల్‌ను హెల్త్ సిటీగా మార్చాలన్న ఉద్దేశంతో.. నగరంలోని సెంట్రల్ జైలు స్థలంలో నిర్మిస్తున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పనుల్లో వేగం పెంచింది.గత ప్రభుత్వ హయంలో 2021 జూన్ 21న మొదలుపెట్టిన 24 అంతస్తుల మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం శరవేగంగా సాగుతోంది. భవన నిర్మాణం ఇప్పటికే పూర్తవగా.. ప్రస్తుతం లోపల అత్యవసర సేవలు, 12 అంతస్తుల్లోని పకడలకు ఆక్సిజన్, ఫైర్, సెంట్రల్ ఏసీలైన్, విద్యుత్తు, నీటిపైప్‌లు, క్యాన్సర్ విభాగానికి రేడియేషన్ థెరపీ కోసం ప్రత్యేక బంకర్ల నిర్మాణం, ఆపరేషన్ థియేటర్ల నిర్మాణం అందులోని అన్ని అనగా ఆక్సిజన్, ఫైర్, ఏసీ, విద్యుత్తు, నీరు సరఫరాకు సంబంధించిన అనుసంధాన పనులు జరుగుతున్నాయి. అయితే.. ఈ నెలాఖరులోగా ఆసుపత్రి నిర్మాణ పనులపై ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు నోడల్ అధికారి, ఎంజీఎం ఇంఛార్జి సూపరింటెండెంట్ డా. కిషోర్‌కుమార్ తెలిపారు.అయితే.. ఈ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిని 59 ఎకరాల్లో 24 అంతస్తుల్లో నిర్మిస్తుండగా.. 12 అంతస్తుల్లో 34 వైద్యవిభాగాల ఓపీ, ఐపీ సేవల కోసం వినియోగించుకునేందుకు అనుగుణంగా నిర్మిస్తున్నారు. కాగా.. ఈ ఆస్పత్రిలో ఏకంగా.. 2208 పడకలు, 500 మంది డాక్టర్లు, 1000 మంది స్టాఫ్ నర్సులు, మరో 1000 మంది పారా మెడికల్ వైద్య సిబ్బంది సేవలందించేలా సదుపాయాలు కల్పిస్తున్నారు.ఇక.. మిగిలిన అంతస్తుల్లో డాక్టర్ల సమావేశ మందిరం, పీజీ విద్యార్థుల తరగతి గదులు, గ్రంథాలయం, ల్యాబ్‌లు, ఇలా అన్నిరకాల సదుపాయాలు కల్పించనున్నారు.

## రోడెక్కుతున్న పల్లీల రైతులు

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 1, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా, వికారాబాద్ ఇలా తెలంగాణవ్యాప్తంగా వేరుశనగ రైతులు రోడ్డెక్కుతున్నారు. ఆరుగాలం కష్టపడి పండిచిన పంటకు గిట్టుబాటుధర కల్పించాలంటూ ఆగ్రహంతో రగిలిపోతున్నారు. కేవలం రెండు రోజుల్లోనే క్వింటా ధర ఏకంగా మూడువేలు తగ్గిపోవడంతో నష్టాలు తప్పవంటూ ఆందోళన చెందుతున్నారు. తెలంగాణాలో వేరుశనగ పంటపై ఆధారపడ్డ రైతులు ఎక్కువగానే ఉన్నారు. అయితే ఇప్పుడు ఈ రైతులకు పెట్టిన పెట్టుబడి తిరిగి వెనక్కు రావడం అటుంచితే నిండా అప్పుల్లో మునిగిపోయే దుస్దితి ఏర్పడింది.తాజాగా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో క్వింటా వేరుశనగ ధర ఏడువేల రూపాయల నుంచి ఏకంగా రెండు రోజుల్లో నాలుగువేలకు పడిపోయింది. ఇదేమని ప్రశ్నించేందుకు వెళ్లిన రైతులకు అధికారుల నుంచి బెదిరింపులు ఎదురవ్వడంతో రెచ్చిపోయారు. మార్కెట్ కమిటీ చైర్మెన్ ను చొక్కా చిరిగేలా కొట్టారు. వికారాబాద్ జిల్లాలో సైతం వందలాదిగా రోడ్డెక్కిన పల్లీ రైతులు, గిట్టుబాటు ధర కల్పించాలంటూ ఆందోళనలు చేశారు. రైతులు ఇంతలా రోడ్డెక్కడానికి ప్రధాన కారణం లాభాలు పక్కన పెట్టి కనీసం గిట్టుబాటు ధరకూడా రాకపోవడమే.గతంలో 500 రూపాయలు ఉండే ఎరువుల బస్తా ఇప్పుడు 1800 రూపాయలు పలుకుతోంది. విత్తానాల ఖర్చు పెరిగిపోయింది. పురుగు మందుల ధరలు సరేసరి. కూలీల ఖర్చులు సైతం భారంగా మారాయి. ఇలా పెరిగిన ధరలను భరించి, ఆరుగాలం శ్రమించి, వేరుశనగ సాగు చేస్తే ఏకంగా రెండు రోజుల్లో క్వింటాకు మూడువేల రూపాయలు అమాంతం పతనమవ్వడంతో రైతులు తట్టుకోలేకపోతున్నారు. తెల్లవారుజామున మూడు గంటలకు జోరున మంచుకురుస్తున్నా పల్లీలు కోసేందుకు వెళ్లి, రోజంతా పొలంలో శ్రమించి, మార్కెట్‌కు తీసుకొస్తున్నామనారు. ఇక్కడకు వచ్చిన తర్వాత మార్కెట్ కమిటీ, మిల్లర్లు కుమ్మకై ధరలు తగ్గిస్తున్నారని తెలంగాణలో వేరుశనగ రైతులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే అధిక వడ్డీలతో బయట అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టాం, ఇప్పుడు కనీసం పెట్టిన పెట్టుబడి కూడా వెనక్కు రాకపోతే ఎలా బతకాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు తెలంగాణా వేరుశనగ రైతన్న.అయితే దీనిపై మార్కెట్ కమిటీ మరోలా స్పందిస్తోంది. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈ ఏడాది వేరుశనగ పంటలో ఆశించిన స్థాయిలో నాణ్యత లేదు. పంట నాణ్యత లేకపోవడం వల్లనే ధరలు అమాంతం పడిపోయాయి. ఇదే విషయం రైతులకు వివరించే ప్రయత్నం చేస్తున్నామంటున్నారు. మా పంటకు నాణ్యత లేకపోతే రెండు రోజుల క్రితం క్వింటా ఏడువేల రూపాయలకుపైగా ఎందుకు ధర పలికింది. ఇప్పుడు కేవలం రెండు రోజుల్లోనే ఎందుకు ఇంతలా పతనమైంది. ఇందంతా మార్కెట్ కమిటీ అధికారులు చేస్తున్న కుట్ర, కావాలనే రైతులను ముంచుతున్నారంటూ రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇలా తెలంగాణ వ్యాప్తంగా వేరుశనగ రైతల పరిస్థితి దయనీయంగా మారింది. పంటలకు కనీసం గిట్టుబాటుధర కల్పిస్తామంటూ ప్రకటనలు చేసే ప్రభుత్వాలు, పల్లీ రైతలను ఆదుకోవాలనే డిమాండ్ వ్యక్తమవుతోంది. ఇలాగే వదిలిస్తే గతంలో పత్తి రైతుల ఆత్మహత్యల తరహాలో పల్లీ రైతుల ఆత్మహత్యలు తప్పవంటూ హెచ్చరిస్తున్నారు రైతులు. తెలంగాణ ప్రభుత్వం జోక్యం చేసుకుని వెంటనే రైతులకు న్యాయం చేయాలనే డి?మాండ్ చేస్తున్నారు.

## జనవరి 2025 ఉత్పత్తిని ప్రకటించిన.

### ఆర్ఎఫ్ సిఎల్ సీజీమ్ ఉదయ్ రాజహంస.

గోదావరిఖనిరామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారంలో జనవరి - 2025 ఉత్పత్తులను యాజమాన్యం ప్రకటించింది. దేశంలో ఎరువుల కొరతను తీర్చేందుకు కేంద్ర ,రాష్ట్ర భాగస్వామ్యంతో రామగుండం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్ కర్మాగారాన్ని ప్రారంభించారు.. 2021 మార్చ్ 22న కర్మాగారంలో పూర్తిస్థాయిలో ఉత్పత్తులు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం ప్లాంట్లో ఉత్పత్తి అయిన నీమ్ కోటెడ్ యూరియా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర,తమిళనాడు, ఛత్తీస్‌గఢ్,మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు సరఫరా చేస్తున్నాము. జనవరి 2025 లో కర్మాగారం 110604.33 మెట్రిక్ టన్నుల యూరియాను ఉత్పత్తి చేసాము. ఇందులో తెలంగాణకు 54555.30 మెట్రిక్ టన్నులు, ఆంధ్ర ప్రదేశ్ కు 30377.25 మెట్రిక్ టన్నులు, కర్ణాటక కు 8734.68 మెట్రిక్ టన్నులు, మహారాష్ట్ర కు 2623.59 మెట్రిక్ టన్నులు, ఛత్తీస్‌గఢ్ కు 5643.72 మెట్రిక్ టన్నులు, తమిళనాడు కు 8669.79 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసాము.ఈ సందర్భంగా, సంస్థ పూర్తి స్థాయి ఉత్పత్తి సామర్థ్యాన్ని మరియు 110604.33 మెట్రిక్ టన్నుల ఉత్పత్తిని సాధించటంలో కీలకపాత్ర పోషించిన కార్మికులు, ఉద్యోగులు, అధికారులకు ఆర్ ఎఫ్ సి ఎల్ ముఖ్య కార్య నిర్వహణ అధికారి అభినందనలు తెలిపారు. అలాగే సంస్థకు మద్దతుగా ఉన్న రాష్ట్ర, జిల్లా యంత్రాంగానికి, కేంద్ర ఎరువులు, రసాయానాలు మంత్రిత్వ శాఖకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఫిబ్రవరి 5న ఫీజు పోరు

గుంటూరు, ఫిబ్రవరి 1,కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న 'ఫీజు పోరు' పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు' అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు' అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

# టీడీపీ కేడర్ లో నిస్తేజం

నెల్లూరు, ఫిబ్రవరి 1,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏపీ పాలిటిక్స్ లో విచిత్రమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. నాలుగు దఫాలుగా ముఖ్యమంత్రిగా చేసినా ఎన్నడూ లేని సమస్యలను ఆయన ఎదుర్కొంటున్నారు. అదే సొంత పార్టీ క్యాడర్ నుంచే. ఇటీవల తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు కోటికి చేరడంతో సంతోషించే సమయంలోనే మరొక వైపు సోషల్ మీడియాలో సొంత పార్టీ క్యాడర్ పెడుతున్న పోస్టింగ్ లను చూసి టీడీపీ అగ్రనాయకత్వం ఇబ్బందులను ఎదుర్కొంటుంది. 1995 నుంచి ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదు. చంద్రబాబు నాయుడు సహజంగా ఏ నిర్ణయమైనా నేతలతో అంటే పొలిటి బ్యూరో చర్చించి తీసుకుంటారు. ప్రజాస్వామ్య యుతంగానే నిర్ణయాలు ఉంటాయని ఆయన చెబుతారు.. కానీ ఈసారి మాత్రం ఏ నిర్ణయం తీసుకున్నా విపక్ష నేతలు వైసీపీ సోషల్ మీడియా పరిస్థితి ఎలా ఉన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా నుంచే ఘాటు కామెంట్స్ వినపడుతున్నాయి. ప్రతి నిర్ణయాన్ని క్యాడర్ పోస్టుమార్టం చేసేస్తుంది. నామినేటెడ్ పోస్టుల భర్తీ నుంచి వైసీపీ నేతలపై యాక్షన్ లేకపోవడం వరకూ అన్నింటా టీడీపీ కార్యకర్తలు పార్టీ అగ్రనాయకత్వానికి దిశానిర్దేశం చేస్తుంది. ఇంత వరకూ కొడాలి నాని, వల్లభనేని వంశీని ఎందుకు అరెస్ట్ చేయలేదంటూ రోజుకు ఒకసారైనా క్యాడర్ సోషల్ మీడియాలో నిలదీస్తుంది. తమను ఐదేళ్ల కాలంలో ఆ పార్టీ నేతలు అంత ఇబ్బందులు పెట్టినా ఇప్పుడు చూసీ చూడనట్లు వదిలేయడమేంటని నిలదీస్తున్నారు. దీనికి నేతలు సమాధానం చెప్పలేక చేతులెత్తేస్తున్నారు.. ఇక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, మంత్రుల విషయాలను కూడా టీడీపీ సోషల్ మీడియా యాక్టివిస్టులు వదిలిపెట్టడం లేదు. ఎవరిమీదనైనా సరే నెగిటివ్ కామెంట్స్ పెట్టేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలకు అన్యాయం జరిగితే చాలు వెంటనే టీడీపీ సోషల్ మీడియాలో దానికి సంబంధించిన పోస్టింగ్ లు కనపడుతుండటంతో పార్టీ అధినాయకత్వాన్నికలవరానికి గురి చేస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని పరిస్థితి ఇప్పుడు ఉందని పార్టీ సీనియర్ నేతలే అభిప్రాయపడుతున్నారు. నియోజకవర్గాల్లో జనసేన నేతల జోక్యాన్ని కూడా వారు ప్రశ్నిస్తున్నారు. అలాగే బీజేపీ నేతలను కూడా టీడీపీ సోషల్ మీడియా వదిలిపెట్టడం లేదు. దీంతో కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొనాల్సి వస్తుందని అంటున్నారు.. మరొక వైపు క్యాడర్ నుంచి బలమైన ఫీడ్ బ్యాక్ వచ్చే అవకాశముందని భావిస్తున్నప్పటికీ తమ సొంత సోషల్ మీడియా ప్రత్యర్థి పాత్ర పోషించడం కొంత ఇబ్బందికరంగా మారింది. చంద్రబాబునాయుడు, లోకేష్ వంటి నేతల నిర్ణయాలను కూడా కడిగిపారేస్తున్నారు. ఉచిత ఇసుక విధానంతో పాటు మద్యం దుకాణాల కేటాయింపు ఇలా ఒక్కటేమిటి అన్ని అంశాలపై సొంత పార్టీనే క్యాడర్ కార్నర్ చేస్తుండటంతో అటు పోస్టింగ్ లను పెట్టేవారిపై చర్యలు తీసుకోలేక, ఇటు వారిని ఆపలేక టీడీపీ నాయకత్వం రాజకీయంగా ఇబ్బందుల పాలవుతుంది. దీంతో క్యాడర్ ను కంట్రోల్ చేయడంపైనే ప్రస్తుతం ఫోకస్ పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడిందని టీడీపీ నేతలే అభిప్రాయపడుతున్నారు. మరి లోకేష్ అయినా క్యాడర్ ను కంట్రోల్ లో పెట్టాలని నేతలు కోరుతున్నారు.

## పంటపొలాలపై ఏనుగు ల స్వైర విహారం

తిరుపతి,చంద్రగిరి నియోజకవర్గం, యర్రావారిపాలెం మండలం కోటకాడపల్లి పంచాయతీ అయ్యగారిపల్లె కు చెందిన ఉప్పు జయనరసింహులు మరియు కొంతమంది రైతుల కు చెందిన 4 ఎకరాలు వరిపొలం ను తొక్కి నాశనం చేసాయి. రైతుపొలం పంటపెట్టాలంటే మొత్తం భారీగా పెట్టుబడితో కూడుకున్నవిషయం. అలాంటిది ఏనుగులు పంటనాశనం చేయడం తో రైతుల ఆవేదన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుకుంటున్నారు.ఏనుగుల సంచారం ఉండటం తో సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తం గా ఉండాలని అధికారులు సూచించారు. ఏనుగు లు వున్నచోటుకి ఎట్టిపరిస్థితి లో వెళ్ళకూడదని తెలిపారు

# ఇక అంతా ఆయనేనా

ఒంగోలు, ఫిబ్రవరి 1, వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్మాత్మిక కార్యక్రమాలకే పరిమితం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు. ఇక అంతా వైవీ సుబ్బారెడ్డిదే అన్న టాక్ నడుస్తుంది. జగన్ వద్ద స్వేచ్ఛగా అభిప్రాయాలు చెప్పేందుకు వైవీ సుబ్బారెడ్డికి మాత్రమే అవకాశం ఉండటంతో ఆయనకు ఇక పార్టీలో ప్రయారిటీ పెరుగుతుందంటున్నార. పైగా జగన్ ఆయనకు రాజ్యసభ పదవి కూడా ఇవ్వడంతో ఢిల్లీలో కూడా లాబీయింగ్ చేయడానికి కీలకంగా మారనున్నారు. అందుకే ఇప్పుడు వైసీపీలో వైవీ హవా నడుస్తుందన్న వాదన బలంగా పార్టీ వర్గాల్లో వినిపిస్తుంది. వైవీ సుబ్బారెడ్డి అన్నింటా జగన్ కు అండగా ఉండటంతో ఆయనకే ప్రయారిటీ లభిస్తుందని భావించి ఎక్కువ మంది నేతలు ఆయన చుట్టూ చేరుతున్నారట.

# ఫిబ్రవరి 24 నుంచి బడ్జెట్ సెషన్

విజయవాడ, ఫిబ్రవరి 1,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలకు సిద్ధమవుతోంది. ఫిబ్రవరి 1 కేంద్రం తన వార్షిక బడ్జెట్ ప్రవేశ పెడుతుంది. ఇందులో రాష్ట్రానికి వచ్చే నిధులు అంచనా వేసుకొని రాష్ట్ర బడ్జెట్‌కు సిద్ధం చేయబోతోంది ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం. ఈ మేరకు ఆయా శాఖలకు ఆదేశాలు కూడా వెళ్లినట్టు సమాచారం. కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలోకి వచ్చి పది నెలలు కావొస్తోంది. ఇంత వరకు పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేదు. అసలు ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఆర్థిక సంవత్సరం మొత్తం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ తోనే ఆర్థిక కార్యకలాపాలు నడిచాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు వీలు పడలేదు. ఎన్నికల నోటిఫికేషన్ ఉన్నందున ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది. తర్వాత అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. అంతకు ముందు ఉన్న వైసీపీ సర్కారు ఆర్థిక వ్యవస్థను అస్తవ్యస్థం చేసిందని ఆరోపిస్తూ పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టేలా పరిస్థితులు లేవని చెప్పుకొచ్చింది. ఓటాన్ అకౌంట్‌తోనే నెట్టుకొచ్చిన సర్కారు మరోసారి నవంబర్‌లో అదే ఫాలో అయింది. అప్పుడు కూడా పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టలేకపోయింది. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన పది నెలల తర్వాత తొలిసారిగా ఈ ఫిబ్రవరిలో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టడానికి సిద్ధమవుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్‌తోపాటు మిగతా అభివృద్ధి పథకాలు నిధులు సర్దుబాటు చేయడం ప్రభుత్వానికి కత్తిమీద సాములాంటి ప్రక్రియే. అయినా కేంద్రం సాయం అందిస్తున్న నమ్మకంతో బడ్జెట్ కసరత్తు చేస్తోంది. పథకాల అమలుతోపాటు అమరావతి, పోలవరం, కొత్తగా తెరపైకి తీసుకొచ్చిన బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని కూడా బడ్జెట్‌లో చేర్చాలి. వీటన్నింటికీ ఎలా నిధులు కేటాయిస్తారనే ఆసక్తి ప్రజల్లో ఉంది. ఫిబ్రవరి 24 నుంచి జరగబోయే బడ్జెట్ సమావేశాలు దాదాపు నెల రోజుల పాటు నిర్వహించాలని చూస్తోంది. సమగ్రంగా అన్ని అంశాలు చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధమైంది. ఎప్పుడూ పది ఐదు రోజులకు మించి జరగని సమావేశాలు చాలా కాలం

# మౌనంగానే వ్యూహాలు రచిస్తున్న జగన్




కడప, ఫిబ్రవరి 1, పీ మాజీ సీఎం, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పుడు ఎక్కడున్నారు. చాలా మంది రాష్ట్ర ప్రజలకు, కొందరు వైసీపీ ఫ్యాన్స్ కి సైతం జగన్ నిన్నటి వరకూ లండన్ పర్యటనలోనే ఉన్నారని తెలియదు. ఎన్నికల తరువాత జగన్ చాలా అంటే చాలా సైలెంట్ కావడమే అందుకు కారణం. కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి హనీమూన్ పీరియడ్ అనుకున్నారో... లేదో వై నాట్ 175 అన్న ఆయనకు కేవలం 11 సీట్ల తీర్పు నుంచి ఇంకా కోలుకోన్నారో లేదో. ఏదో అడపా దడపా ప్రెస్ మీట్లు పెట్టడం తప్ప ఆయన ఈ 7 నెలల కూటమి పాలనపై పెద్దగా స్పందించిందేమీ లేదు. జగన్ అసమర్థతనో, ఆయన వైఫల్యాలు అంటూ ప్రశ్నించడం కాదు. ప్రజాసామ్యంలో ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నించడం, హామీల అమలుపై పోరాటం చేసేందుకు ఓ బలమైన ప్రతిపక్షం కావాల్సిన అవసరం ఉందని దానర్థం. ఈ ఆరేడు నెలల కాలంలో వైసీపీ అధినేత జగన్ ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నారు. అత్యంత ఆప్తులు అనుకున్న వాళ్లంతా ఒక్కొక్కరుగా పార్టీకి దూరం అయిపోతున్నారు. కొందరు పదవీ కాంక్షతో టీడీపీ, జనసేనల్లో చేరితే.. మరికొందరు కూటమి ప్రభుత్వంలో చేరి సైలెంట్ అయిపోయారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మాటల దాడి చేసిన గుడివాడ కొడాలి నాని శీతాకాల సుప్తావస్థలో ఉన్నారా అనిపిస్తుంది. మరోవైపు మాజీ మంత్రి పేర్ని నాని పీడీఎస్ బియ్యం స్కామ్ లో లాక్ అయిపోయారు. మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, ఆర్కే రోజా మాట్లాడితే భారీ ట్రోలింగ్ ను ఎదుర్కోవాల్సి వస్తోంది. అన్నింటికంటే పెద్ద షాక్ ఈ వారం తగిలింది. పార్టీలో నెంబర్ 2 గా ఉన్న మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి పార్టీనే కాదు రాజకీయాలనే వదిలేశారు. పార్టీలో ఉన్న ఒక్క సీనియర్, మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ మాత్రం తన అనుభవంతో మండలిలో ఏదో విధంగా వైసీపీ బండిని లాక్కొస్తున్నారు. ప్రతిపక్షం హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీలో వైసీపీ ప్రాతినిథ్యం ఏమాత్రం కనిపించడం లేదు.పరిస్థితి ఇలా ఉంటే... సూపర్ సిక్స్ హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం చేస్తాం అన్నవన్నీ చేసేస్తాం అని చెప్పే పరిస్థితులు లేవు. రీసెంట్ ఎగ్జాంపుల్స్ రెండు పరిశీలిస్తే.. దావోస్ సదస్సు లో పెట్టుబడులే లేకుండా ఉత్తి చేతులతో సీఎం చంద్రబాబు , ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తిరిగొచ్చినా ఇదేంటని ప్రశ్నించే నాథుడే లేడు వైసీపీలో. జగన్ లండన్ లో ఫ్యామిలితో టైమ్ స్పెండ్ చేస్తుంటే... మాట్లాడటానికి నోరెత్తిన గుడివాడ అమర్నాథ్ ని దావోస్‌లో -5 డిగ్రీలంటూ కూటమి నాయకులు ఆడేసుకున్నారు. ఇక నగరి ఆర్కే రోజా సంగతి సరేసరి. ఆవిడ చిత్రంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎందుకు వెళ్లలేదు దావోస్ కి అని క్వశ్చన్ చేశారు. రూరల్ డెవలప్మెంట్, అటవీ శాఖ మంత్రి దావోస్ కి వెళ్లి పెట్టుబడులు తీసుకురావాలంట. ఇట్స్ ఓకే. రెండో ఉదాహరణ చంద్రబాబు మూడునాలుగు రోజుల క్రితం సైలెంట్ గా ఓ ప్రెస్ మీట్ పెట్టారు. నీతి ఆయోగ్ ఫిస్కల్ హెల్త్ రిపోర్ట్ ఇచ్చింది. అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆర్థికంగా చితికిపోయిన రాష్ట్రాల హెల్త్ ఎంత బాగుంది ర్యాకింగ్ చేస్తే 18 రాష్ట్రాలు ఉంటే అందులో ఏపీ ఏకంగా 17వస్థానంలో ఉంది. మన కంటే మంచి పొజిషన్ లో బీహార్ కూడా ఉంది. మన పరిస్థితే దారుణం గతే ఐదేళ్ల కాలంలో వైసీపీ చేసిన విధ్వంసానికి ఇదే ఉదాహరణ అని చెప్పారు చంద్రబాబు. పనిలో పనిగా మేం ఇస్తామన్న ప్రభుత్వ పథకాలు అమలు చేయటానికి వీలు లేనంత స్థాయిలో ఈ అప్పుల భారం మీద పడింది కాబట్టి పథకాల అమలు సాధ్యపడటం లేదు అన్నారు. చంద్రబాబు ఆ డైలాగ్ వేసింది సూపర్ సిక్స్ అమలు చేయటం మా వల్ల కాదు అనా...ప్రస్తుతానికి కాదు అనా...క్వశ్చన్ చేసే నాధుడే లేడు వైసీపీలో. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఫర్ఫెక్ట్‌గా రన్ అవ్వాలంటే బలమైన ప్రతిపక్షాలు ఉండాలి. మాకు అసెంబ్లీలో అపోజిషన్ రోల్ ఇవ్వండో అని 11 సీట్లతోనే హోదా పేచీ పెట్టిన జగన్...అసెంబ్లీకి వెళ్లటం మానుకున్నారే కానీ...తనకు బలమైన మరో దారి ఉందని ఎందుకు మర్చిపోయారో తెలియటం లేదు. ఇన్ ఫాక్ట్ అర్థం కావటం లేదు. జగన్ గ్రాఫ్ చూస్తే రాష్ట్ర విభజన పూర్తై ఇక్కడ పాలన ప్రారంభించే టైమ్ కి ఆయన పార్టీ కి అంతకు ముందు ఉన్న చరిత్ర కేవలం ఇద్దరు. వాళ్లమ్మ పులివెందుల ఎమ్మెల్యే, ఆయన కడప ఎంపీ అంతే. అక్కడ నుంచి మొదలైన వైసీపీ ప్రస్థానం.. 2014లో కీలక ప్రతిపక్ష పాత్ర పోషించి 2019 వచ్చేసరికి 151 సీట్లు గెల్చుకుని చరిత్ర సృష్టించే స్థాయికి ఎదిగింది. ఎవరు అవునన్నా కాదాన్నా అదంతా జగన్ చరిష్మానే.టీడీపీలో లాగా వైసీపీకి లీడర్లు ఉండరు. ఉండే వాళ్లంతా జగన్ ఫోటో పట్టుకుని గెలిచిన వాళ్లే. సీమలో పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి... ఉత్తరాంధ్రలో బొత్స సత్యనారాయణ లాంటి వాళ్లు తప్ప ఇంకెవ్వరూ జగన్ కు చెప్పకుండా మాట కూడా మాట్లాడలేని పరిస్థితి. ఆ స్థాయిలో వైసీపీపై జగన్ పట్టుంటుంది. మరి అంత పట్టున్న నాయకుడు ఇప్పుడు ఈ స్థాయిలో సైలెంట్ అయిపోవటానికి కారణాలేంటో తెలియక సగటు వైసీపీ కార్యకర్త ఆవేదన అంతా ఇంతా కాదు. సరే జరిగిందేదో జరిగింది. ఈ ఫిబ్రవరి జగన్ 2.0 ను చూస్తారని.. ఆయన జిల్లాల పర్యటన చేసి మరోసారి పాదయాత్ర టైమ్ ఊపుతో జనాలతో మమేకమవుతారని వైసీపీ ప్రచారం చేసుకుంటోంది.మరి లీడర్లు దూరం అయినా జగన్ మళ్లీ పవర్ ఫుల్ కమ్ బ్యాక్ ఇస్తారా. ప్రజల్లోకి వెళ్లి చంద్రబాబు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రజల గొంతుక గా మారి అడుగుతారా. పులివెందుల పులి అని అభిమానులు పిలుచుకునే పిలుపునకు న్యాయం చేస్తూ తనదైన శైలిలో దూసుకెళ్తున్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ను ఢీకొడతారా...పులివెందుల పులి పంజా విసిరే టైమ్ ఫిబ్రవరి నుంచి మొదలు కానుందా...ఏపీ రాజకీయం ఎంత రంజుగా మారనుందో తెలియాలంటే కొన్ని రోజులు వేచి చూడక తప్పదు.

# కేసులతో విలవిలలాడుతున్న లీడర్స్

కాకినాడ, ఫిబ్రవరి 1, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున ఇప్పుడు మాట్లాడేందుకు ఎవరు బయటకు వస్తున్నారు అని చూస్తే.. కళ్ల ముందు ఒక్క అంబటి రాంబాబు మాత్రమే కనిపిస్తున్నారు. అప్పుడప్పుడూ రోజా వస్తున్నారు. మహిళల్ని అరెస్టు చేయవద్దని చంద్రబాబు స్పష్టం చేశారన్న విషయం బయటకు వచ్చిన తర్వాత ఆమె ఎక్కువగా మీడియా ముందుకు వస్తున్నారు. అయితే మిగతా అగ్రనేతలు ఎవరూ ప్రభుత్వంపై పోరాటానికి ముందుకు రావడం లేదు. చివరికి విజయసాయిరెడ్డి వంటి నేతలు రాజకీయ సన్యాసం ప్రకటించేస్తున్నారు. దీనంతటికి కారణం హైకమాండ్ అండగా ఉంటామన్న భరోసా ఇవ్వకపోవడమేనని ఆ పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. పేర్ని నాని గతంలో తరచుగా మీడియా ముందుకు వచ్చేవారు. ఇప్పుడు ఆయన కూడా కనిపించడం లేదు. ఆయనపై బియ్యం మాయం కేసులు నమోదు అయ్యాయి. ఈ కేసుల్లో కిందా మీదా పడి ఆయన కుటుంబం అరెస్టు కాకుండా రక్షించుకునేందుకు ఎవరికీ కనిపించకుండా తిరిగారు. ఎలాగోలా అరెస్టు నుంచి రక్షణ పొందినా ఆయన మీడియా ముందుకు రావడం లేదు. నియోజకవర్గంలో పెద్దగా తిరగడం లేదు. ఒక్క పెద్దిరెడ్డి కాదు శ్రీకాకుళంలో ధర్మాన దగ్గర నుంచి కడపలో శ్రీకాంత్ రెడ్డి వరకూ అందరూ వీలైనంత వరకూ మౌనం పాటిస్తున్నారు. దీంతో వైసీపీ పూర్తి స్తబ్దతగా మారిపోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది. దీనంతటికి కారణం అధికారం పోవడం వల్ల వచ్చి పడిన ఒత్తిళ్లే. అధికారంలో ఉన్నప్పుడు చేసిన కొన్ని కార్యకలాపాల వల్ల ఇప్పుడు వారు ఒత్తిడి ఎదుర్కొంటున్నారు.పార్టీ ముఖ్యనేతలు కేసుల పాలైనా పార్టీ నుంచి సహకారం అందకపోవడం చాలా మంది సీనియర్ నేతల్ని కూడా అసంతృప్తికి గురి చేస్తోందని చెబుతున్నారు. మాజీ ఎంపీ నందిగం సురేష్ .. అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితుడు. ఆయన ఐదు నెలల పాటు జైల్లో ఉన్నారు. మొదట్లో ఆయనకు మద్దతుగా వైసీపీ నుంచి కాస్త సహకారం లభించినప్పటికీ తర్వాత వారు కూడా పట్టించుకోలేదు. చివరికి నందిగం సురేష్ భార్య పోరాడి .. ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారని చెబుతున్నారు. బెయిల్ పై నందిగం సురేష్ బయటకు వచ్చే సమయంలో గుంటూరు జిల్లాకు చెందిన ఒక్క వైసీపీ నేత కూడా ఆయనకు స్వాగతం చెప్పేందుకు రాలేదు. దీంతో ఆయన హతాశుడయ్యారు. రాజకీయ పరమైన కేసు అని ప్రజల్లోకి వెళ్లాలంటే పార్టీ సపోర్టు ఉండాలని లీడర్లు కోరుకుంటారు.కానీ పార్టీ సపోర్టు లేకపోవడంతో వారు వీలైనంత వరకూ సైలెంట్ గా ఉండాలని అనుకుంటున్నారు. లీడర్లతో పాటు క్యాడర్ కూడా సమస్యల్లో ఉంది. పార్టీ అధికారం పోయిన వెంటనే చాలా మంది సోషల్ మీడియా కార్యకర్తలు అకౌంట్లను డీయాక్టివేట్ చేసుకుని అజ్ఞాతంలోకి వెళ్లారు. అయితే కొంత మంది మాత్రం పార్టీ అండగా ఉంటుందని నిలబడి పోరాడాలనుకున్నారు. వారిపై కేసులు నమోదు కావడంతో చాలా రోజుల పాటు జైల్లో ఉండాల్సి వచ్చింది. ప్రత్యేకంగా లాయర్ల బృందాన్ని పెట్టినట్లుగా ప్రకటించినప్పటికీ ఆ సహకారం ఎవరికీ అందలేదు. దీంతో వైసీపీ కోసం సోషల్ మీడియాలో పోస్టులు పెట్టేవారి సంఖ్య కూడా తగ్గిపోయింది.

# భక్తులతో అయోధ్య కిటకిట

అయోధ్య , ఫిబ్రవరి 1, ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతోన్న మహాకుంభమేళా జనజాతరను తలపిస్తోంది. ఇప్పటి వరకూ దాదాపు 28 కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించగా... ఒక్క మౌని అమావాస్య రోజే సుమారు 8 కోట్ల మంది వచ్చినట్టు ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం వెల్లడించింది. కుంభమేళాకు వచ్చినవారు అక్కడ పుణ్య స్నానాల అనంతరం అయోధ్యకు బారులు తీరుతున్నారు. దీంతో అయోధ్య వీధులు భక్తులతో కిటికిటలాడుతున్నాయి. జై శ్రీరామ స్మరణలతో అయోధ్య నగరం మారుమోగుతోంది. ఈ నేపథ్యంలో యోగి ఆదిత్యనాథ్ సర్కారు అప్రమత్తమైంది. రద్దీ నియంత్రణకు కేంద్ర బలగాలను రంగంలోకి దింపింది. కేవలం నాలుగు రోజుల్లోనే బాల రాముడిని దర్శనాలకు 65 లక్షల మంది అయోధ్య నగరంలోకి ప్రవేశించినట్లు ప్రభుత్వం వెల్లడించిందిఉదయం 4 గంటల నుంచి సరయూ నదిలో స్నానాలు ఆచరించి.. హనుమాన్ గర్హి ఆలయాన్ని దర్శించుకున్న తర్వాత బాలక్ రామ్ దర్శనాలకు వెళ్తున్నారు. రామ్‌పథ్, భక్తిపథ్‌లు జనసంద్రంలా మారిపోతున్నాయి. అర్ధరాత్రి వరకూ భారీ క్యూలైన్ సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో దర్శన సమయాలను అధికారులు పెంచారు. రోజులో 18 గంటల పాటు దర్శనాలకు అవకాశం కల్పించినట్టు తెలిపారు. ప్రతిరోజు రామాలయం, హనుమాన్ గర్హిని దర్శించే సుమారు 3 లక్షల మంది భక్తులకు వసతి కల్పిస్తుంది. భక్తుల రద్దీ నేపథ్యంలో స్వయంగా పరిస్థితిని పర్యవేక్షిస్తున్న సీఎం యోగి ఆదిత్యనాథ్... వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని అధికారులకు సూచనలు చేస్తున్నారు.ఆలయ ప్రాంగణంలో మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేశారు. అధికారులు, పోలీసులతో పాటు రామమందిర ట్రస్ట్ వాలంటీర్లు నిరంతరాయంగా భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూస్తున్నారు. అటు, కుంభమేళాకు కేవలం మౌని అమావాస్య రోజే దాదాపు 8-10 కోట్ల మంది వచ్చినట్లు అంచనా. అక్కడ నుంచి భక్తులు అయోధ్యకు వెళ్లడంతో గోండా, అంబేద్కర్ నగర్, సుల్తాన్‌పూర్, లక్నో రోడ్ల వద్ద రద్దీని నియంత్రిస్తున్నామని పోలీసులు వెల్లడించారు. రైల్వే స్టేషన్ల వద్ద కూడా యాత్రికులకు సహాయ కేంద్రాలను పెంచినట్టు అధికారులు తెలిపారు.






# జ్యోతిక 'డబ్బా కార్టెల్' వెబ్ సిరీస్.. టీజర్ ఎలా ఉందంటే?




స్టార్ నటీమణులు షబానా అజ్మీ, జ్యోతిక నటిస్తున్న లేటెస్ట్ వెబ్ సిరీస్ డబ్బా కార్టెల్. హితేష్ భాటియా దర్శకత్వం వహిస్తున్న ఆ సిరీస్.. త్వరలోనే నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల కానుంది. షాలిని పాండే సహా పలువురు నటిస్తున్న సిరీస్ ను ఎక్సెల్ మీడియా, ఎంటర్టైన్మెంట్ ఒఓఖ బ్యానర్లపై రితేష్ సిధ్వానీ, ఫర్హాన్ అక్తర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఓటీటీ లవర్స్ అంతా సిరీస్ కోసం వెయిట్ చేస్తుండగా.. తాజాగా టీజర్ ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. ఐదుగురు మధ్యతరగతి మహిళలతో పాటు వారి కుటుంబాలు డ్రగ్స్ ట్రాఫికింగ్ వ్యాపారంలో చిక్కుకున్న తర్వాత జీవితాల్లో ఏం జరిగిందనే కథ ఆధారంగా సిరీస్ రూపొందుతున్నట్లు టీజర్ ద్వారా క్లియర్ గా తెలుస్తోంది. ముంబైకి పొరుగున ఉన్న పట్టణమైన థానేలో కొందరు మధ్య తరగతి మహిళలు డబ్బాల సర్వీస్ నడుపుతుంటారు. ఇంట్లో వంట చేసి టిఫిన్ బాక్సుల్లో ఖాతాదారులకు అందిస్తుంటారు. ఆ సర్వీస్ ముసుగులో డ్రగ్స్ డెలివరీ చేస్తుంటారు. ఆ టీమ్ కు లీడర్ గా షబానా అజ్మీ వ్యవహరిస్తుంటారు. ఆ తర్వాత డబ్బా సర్వీస్ ద్వారా డ్రగ్స్ తరలిస్తున్న విషయం తెలిసిపోయి వారి జీవితాలు చిక్కుల్లో పడతాయి. దీంతో వారంతా కలిసి పోరాడుతారు. మరి వాళ్లు తమ సమస్య నుంచి తప్పించుకోగలిగారా లేదా వారు ఆ విషయం ప్రమాదకరమైన లోతుల్లోకి వెళ్లిపోయారా అనేది డబ్బా కార్టెల్ వెబ్ సిరీస్ గా తెలుస్తుందో? క్యాస్టింగ్ అంతా తమ పాత్రల్లో ఒదిపోయినట్లు కనిపిస్తున్నారు. టాలెంటెడ్ టీమ్ ను మేకర్స్ తీసుకున్నారని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వారు టీజర్ ను కూడా అద్భుతంగా కట్ చేశారు. ఆకర్షణీయమైన విజువల్స్, ఆసక్తికరమైన కథాంశం.. సిరీస్ పై అంచనాలు పెంచుతోంది. గ్రిప్పింగ్ క్రైమ్ డ్రామా గా సిరీస్ అందరినీ మెప్పించడం గ్యారెంటీ అని అంతా అంచనా వేస్తున్నారు. దీంతో సిరీస్ కోసం వెయిటింగ్ అంటూ నెటిజన్లు.. నెట్టింట కామెంట్లు పెడుతున్నారు. ఫిబ్రవరి 28న సిరీస్ విడుదల కానుండగా.. టీజర్ ఇప్పుడు భారీ అంచనాలు క్రియేట్ చేసిందనే చెప్పాలి. మరి డబ్బా కార్టెల్ సిరీస్.. ఎలా ఉంటుందో.. ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో వేచి చూడాలి.

# కొత్త హీరోయిన్‌కు ఇంటి భోజనం రుచి చూపించిన ప్రభాస్ ఈ సందర్భంగా కొత్త హీరోయిన్

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ఏ సినిమా చేస్తున్నా సరే సెట్ లో విందు భోజనం ఉండాల్సిందే. డార్లింగ్ తో నటించిన ఎంతోమంది నటీనటులు ఆయన ఇంటి నుంచి వచ్చే భోజనం గురించి కథకథలుగా చెప్పారు. కొందరు తిన్న వెంటనే సోషల్ మీడియాలో చెప్తే, మరికొందరు మాత్రం ఇంటర్వ్యూల్లో ఆ విందు భోజనం గురించి చెప్తూ ఉంటారు. ప్పుడుఫౌజీ హీరోయిన్ ఇమాన్వీ ఇస్మాయెల్ కూడా జాయినైంది. హను రాఘవపూడి దర్శకత్వంలో ప్రభాస్ చేస్తున్న ఫౌజీ(వర్కింగ్ టైటిల్)లో ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆ సినిమాకు సంబంధించిన షూటింగ్ హైదరాబాద్‌లోని రామోజీ ఫిల్మ్ సిటీలో జరుగుతోంది. ఇమాన్వీకి ప్రభాస్ తన ఇంటి భోజనం రుచి చూపించాడు. ఈ విషయాన్ని స్వయంగా ఇమాన్వీ తన ఇన్‌స్టాలో షేర్ చేస్తూ ఇంతటి రుచికరమైన మంచితనానికి థాంక్యూ ప్రభాస్ అంటూ భోజనం ఫోటోతో పాటూ నోట్లో నీళ్లూరుతున్న ఎమోజీని పోస్ట్ చేసింది. ఆ ఫోటో చూసిన అందరికీ ఇప్పుడు నోట్లో నీళ్లూరుతున్నాయి. ప్రభాస్ ఇంటి భోజనానికి సపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. ఇప్పుడు ఇమాన్వీ కూడా ఆ ఫ్యాన్ క్లబ్ లో జాయినైంది. ప్రభాస్ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో ఉంటే తప్పకుండా ఆయనకు ఇంటి నుంచి భోజనం రావాల్సిందే. అయితే ప్రభాస్ ఇంటి నుంచి కేవలం ఆయన కోసం మాత్రమే కాకుండా తనతో పాటూ మరో 15 మందికి సరిపోయే విధంగా పది పదిహేను రకాల వంటకాలు



ప్రతీ రోజూ ఆ క్యారేజ్ లో వస్తాయట. ఇక ఫౌజీ విషయానికొస్తే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్ లో వస్తున్న ఈ సినిమా 1970ల కాలం నాటి పీరియాడిక్ డ్రామాగా రూపొందుతుంది. రజాకార్ల ఉద్యమం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నాడని టాక్ వినిపిస్తోంది. ఇమాన్వీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ సంగీతం అందిస్తున్నాడు.

# సాయి పల్లవి ని ఒప్పించాలంటే చుక్కలు కనిపిస్తాయా?


బాక్సాఫీస్ క్వీన్ సాయిపల్లవి గురించి చెప్పాల్సిన పనిలేదు. సాయి పల్లవి సినిమాలో ఉంటే ఆ సినిమాకి ఓ బ్రాండ్. ఆమె పేరుతోనే మార్కెట్ అయిపోతుంది. అంతగా తెలుగింట ఫేమస్ అయిన నటి. పాన్ఇండియాలోనూ అంతే గుర్తింపు ఉంది. ఇప్పటివరకూ పాన్ ఇండియాలో సినిమాలు చేయకపోయినా? కేవలం తన నేచురల్ పెర్ఫార్మెన్స్ తోనే అంతటి ఖ్యాతి సంపాదించింది. అందుకే బాలీవుడ్ పిలిచి మరీ రామాయణంలో సీతను చేసింది. ని తీష్ తీవారి తెరకెక్కిస్తోన్న 'రామాయణం'లో సీత పాత్రలో పల్లవి నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ అయి హిట్ అయితే? సాయి పల్లవి రేంజ్ అంతకంతకు మారిపోతుంది. మరి ఈ అందమైన పల్లవి అలియాస్ సీతమ్మను ఏ డైరెక్టర్ అయినా తమ సినిమాలో హీరోయిన్ పాత్రకు ఒప్పించడం అన్నది అతడికి పెద్ద సవాల్ అని అంటున్నాడు చందు మొండేటి. ప్రస్తుతం చందు తెరకెక్కిస్తోన్న 'తండేల్' చిత్రంలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదే సాయి పల్లవి తొలి పాన్ ఇండియా రిలీజ్. ఇందులో సత్య అలియాస్ బుజ్జి తల్లి పాత్రలో నటిస్తోంది. ఈ పాత్రకు పల్లవిని ఒప్పించడానికి మూడు చెరువుల నీళ్లు తాగాల్సి వచ్చిందన్నాడు. సాయి పల్లవి ఏ డైరెక్టర్ అయినా కథ, పాత్ర చెబుతానంటే వినదట. తన పాత్ర..స్టోరీ మొత్తం రాసి ఇవ్వమని చెబుతుందట. తాను చదువు కుని నచ్చితే ఒకే చెబుతుంది లేకపోతే లేదట. అయితే 'తండేల్' విషయంలో చందు నేరుగా ఆమెని కలిసి నేరేట్ చేయాలనుకున్నాడుట. రాసి ఇస్తే అది పరి పూర్ణంగా ఉండదు...తాను ఇవ్వాలనుకున్న ఎలివేషన్ రాత పూర్వకంగా ఇవ్వలేను అన్న అపనమ్మకంతో? ఉన్నాడుట. అదే సమయంలో చిత్ర నిర్మాత అల్లు అరవింద్ వద్ద తన పరిస్థితి చెప్పి సాయి పల్లవిని స్టోరీ వినడానికి ఒప్పించారుట. అరవింద్ చెప్పారు కాబట్టి పల్లవి వినడానికి కన్విన్స్ అయిందిట. అలా చందు ..సాయి పల్లవికి స్టోరీ నేరేట్ చేసాడు. కానీ వినే ప్రోసస్ లోనూ చందును చాలా సందేహాలతో ఇబ్బంది పెట్టినట్లు..ఆమెని ఒప్పించడం చిన్న విషయం కాదని అన్నాడు.



# సాకి కోసం సింపుల్ గా సమంత




ఏ మాయ చేశావే సినిమాతో సినీ పరిశ్రమకు ఎంట్రీ ఇచ్చిన సమంత రూత్ ప్రభు మొదటి సినిమాతోనే మంచి నటిగా పేరు తెచ్చుకోవడంతో పాటూ ఎంతో మంది ప్రేక్షకుల్ని తన అభిమానులుగా మార్చుకుంది. ఆ సినిమా హిట్ అవడం దానికి అదృష్టం కూడా కలిసి రావడంతో సమంత తక్కువ కాలంలోనే స్టార్ హీరోయిన్ గా మారింది. స్టార్ హీరోలందరి సరసన నటించిన సమంత నాగచైతన్యను ప్రేమించి పెళ్లి చేసుకుని, కొంత కాలం తర్వాత పరస్పర ఒప్పందంతో అతని నుంచి విడాకులు తీసుకుంది. ఇదిలా ఉంటే సమంత సినిమాలతో పాటూ కొన్ని వ్యాపార సంస్థలు కూడా నడుపుతున్న విషయం తెలిసిందే. ఏకామ్ అనే ప్రీ స్కూల్ తో పాటూ సాకి అనే ఫ్యాషన్ బ్రాండ్ ను మొదలుపెట్టి సక్సెస్‌ఫుల్ గా రన్ చేస్తోంది. టైమ్ లో ఈ క్లాత్ బ్రాండ్ ను స్టార్ట్ చేసిన సమంత దాని కోసం ఎన్నో కలలు కని మరీ సాకిని మొదలుపెట్టినట్టు గతంలో చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ సాకికి బ్రాండ్ అంబాసిడర్ గా కూడా తానే వ్యవహరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే సమంత ఎప్పటికప్పుడు తనకు, సాకికి సంబంధించిన విషయాలను వెల్లడిస్తూ ఉంటుంది. తాజాగా సాకికి సంబంధించిన వర్క్ డే అంటూ ఇన్‌స్టాలో ఒక ఫోటోను షేర్ చేసింది సమంత. ఆ ఫోటోలో సమంత చాలా సింపుల్ గా కుర్తా, కింద లూజ్ ప్యాంట్ ధరించి చాలా నార్మల్ హెయిర్ స్టైల్ తో చేతిలో కొన్ని డైరీలను పట్టుకుని ఉంది. ఇక కెరీర్ విషయానికొస్తే సమంత రీసెంట్ గా సిటాడెల్ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తెలుగులో గతేడాది మా ఇంటి బంగారం సినిమాను సొంత బ్యానర్ లో అనౌన్స్ చేసిన సమంత ఇప్పటివరకు దాని గురించి మళ్లీ అప్డేట్ ఇవ్వలేదు.





# ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తున్నాం

అనంతపురం(విజయ సారథి):గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని తమకూటమి ప్రభుత్వం ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తోందని రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి రాష్ట్ర మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ పాల్గొన్నారు. గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను లబ్ధిదారులకు మంత్రి అందజేశారు. ఈ సందర్భంగా పాల్తూరు గ్రామ ప్రజలు మంత్రి మరియు జిల్లా కలెక్టర్ లకు ఘన స్వాగతం పలికారు.×ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిరుపేదలను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రతి నెల ఒకటో తారీఖున 4,000 రూపాయలను ఇంటి వద్దకే వెళ్లి అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే ఏదో ఒక గ్రామంలో పర్యటన చేస్తూ ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించడం జరుగుతున్నదని, అదేవిధంగా గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తారీఖున ఏదో ఒక గ్రామంలో పర్యటించి పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతున్నదన్నారు. అంటే ఈ కార్యక్రమానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో స్పష్టమవుతున్నదని తెలిపారు. ఆర్థికంగా ఎంత భారంగా ఉన్నా, కష్టమైనటువంటి పరిస్థితుల్లో ఉన్న, ఉన్న శక్తినంత వినియోగించి ఈరోజు సంక్షేమ కార్యక్రమాలను శ్రీకారం చుట్టడం జరుగుతున్నదని, ఇంకా రాబోయే కాలంలో తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ రైతులను ఆదుకునే కార్యక్రమం ఇలాంటివి ప్రారంభించడం జరుగుతుందని తెలియజేస్తూ, ఒకవైపు సంక్షేమం, మరొకవైపు అభివృద్ధి సమ తూకంలో తీసుకెళ్లడం కేవలం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మాత్రమే సాధ్యమని తెలిపారు. ఈ ప్రభుత్వంలో పింఛన్ మూడు నెలలు పాటు ఎవరికైనా రాకున్నా, వారికి ఒకేసారి మూడు నెలల పెన్షన్ ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.ఈ సందర్భంగా పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి సంబంధించి 9 గంటల వ్యవసాయ విద్యుత్తు 25 కే. వి ట్రాన్స్ఫారంను 24 గంటలు పాటు నిరంతరం విద్యుత్ అందించే విధంగా మార్పు చేసి ట్రాన్స్ఫార్మర్లు ప్రారంభించడం జరిగింది. పాల్తూరు గ్రామంలో ప్రజలకు నీటి సమస్య తలెత్తకుండా చూడాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ జిల్లాలో ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను ఒకటవ తేదీనే వంద శాతం పంపిణీ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. జిల్లాలో పెన్షన్ల పంపిణీపై ఉదయం నుంచే మానిటర్ చేస్తున్నామన్నారు. పూర్తిగా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్ల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రి, జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. 1. చాలా సంతోషంగా ఉంది.: సన్నన్న గారి శాంతమ్మ ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు, ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామంలో మాది నిరుపేద కుటుంబం. నాకు వికలాంగ పెన్షన్ 6,000 రూపాయలు అందించారు. గత ప్రభుత్వం నాకు 3 వేల రూపాయల పెన్షన్ అందించేది కాగా, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పింఛన్ రెండింతలు చేసి అందిస్తున్నారు. ఇందుకు చాలా సంతోషంగా ఉంది. నేను, నా భర్త, నా పిల్లలు పింఛన్ డబ్బులు పైన ఆధారపడి జీవిస్తున్నాము. పేదవారిని ఆదుకుంటున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. 2. రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు.×: చాగునూరు మరెక్క, ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ లబ్ధిదారురాలు, ఉరవకొండ నియోజకవర్గం, విడపనకల్లు మండలం పాల్తూరు గ్రామం.నాకు వృద్ధాప్య పెన్షన్ 4,000 రూపాయలను రాష్ట్ర ఆర్థిక మంత్రి, జిల్లా కలెక్టర్ ఇంటి వద్దకే వచ్చి అందించారు. తాను ఇది కలలో కూడా ఊహించలేదు. గతంలో 3,000 రూపాయల పెన్షన్ వస్తుండగా, ఒకేసారి వెయ్యి రూపాయలను పెంచి 4,000 రూపాయల పెన్షన్ అందించడం పట్ల చాలా ఆనందంగా ఉంది. ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్ తమలాంటి వృద్ధులకు ఎంతగానో అండగా నిలుస్తోంది. ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.ఈ కార్యక్రమంలో గుంతకల్లు ఆర్డీఓ వి. శ్రీనివాసులు రెడ్డి, ఎంపిడిఓ షకీలా బేగం, తహసీల్దార్ టి. కె. చంద్రశేఖర్, ట్రాన్స్కో ఎ.ఇ సత్యం, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులు, సచివాలయ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు. ఈ

## పాల్తూరు గ్రామంలో త్రాగునీటి అవసరానికి 24 గంటల విద్యుత్ సరఫరా


## రాష్ట్ర ఆర్థిక ఒ ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్

## విడపనకల్లు మండలం పాల్తూరులో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా కింద సామాజిక భద్రత పెన్షన్లను పంపిణీ చేసిన మంత్రివర్యులు పయ్యావుల కేశవ్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్..




సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయం తెలియజేశారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకున్న మంత్రులు రామ నారాయణ రెడ్డి, అనగాని సత్యనారాయణ



శ్రీకాళహస్తి/తిరుపతి (విజయ సారథి): శ్రీకాళహస్తీశ్వర స్వామి, జ్ఞాన ప్రసూనాంబ దేవి అమ్మవారిని దర్శించుకున్న తిరుపతి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఆం.ప్ర రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్, ఆం.ప్ర రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు ఆనం రామ నారాయణ రెడ్డి×ఆలయానికి చేరుకున్న మంత్రులకు ఆలయ మర్యాదలతో అర్చకులు, ఆలయ కార్య నిర్వహణాధికారి మంత్రులకు స్వాగతం పలుకగా మంత్రులు స్వామి వారిని, అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వారికి దత్తాత్రేయ స్వామి వద్ద వేద పండితులు ఆశీర్వచనం పలుకగా ఎంఎల్ఏ బొజ్జల సుధీర్ రెడ్డి, ఆలయ ఈ.ఓ శేష వస్త్రంతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు×ఉచిత అన్నదాన భోజనశాల నందు భక్తులకు అన్నం వడ్డించిన మంత్రులు.. ఆహారం మరియు ఏర్పాట్లపై మంత్రులు ఆరా తీయగా సంతృప్తి వ్యక్తం చేసిన భక్తులు×??మహాశివరాత్రి పర్వదినం ఏర్పాట్లపై పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అధికారులకు దిశా నిర్దేశం చేస్తున్న తిరుపతి జిల్లా ఇంచార్జి మంత్రి అనగాని సత్య ప్రసాద్, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డిమంత్రుల వెంట జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్, ఈఓ బాపి రెడ్డి తదితరులు

## ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం:ఎం.పి బస్తిపాటి నాగరాజు



కర్నూలు(విజయ సారథి):రాష్ట్రంలో ని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వం ధ్యేయమని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు.. కర్నూలు రూరల్ మండలంలోని పంచలింగాల గ్రామంలో నిర్వహించిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. లబ్ధిదారులకు పెన్షన్ డబ్బులను అందజేశారు.. ఈ సందర్భంగా ఎం.పి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలను అందిస్తామన్నారు. ఆంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్ర ప్రదేశ్ గా మార్చడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పాలన సాగిస్తున్నారని.. అధికారంలోకి వచ్చి 7 నెలలలోనే రాష్ట్రానికి 6.33 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకొచ్చారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ టీడీపీ నాయకులు, సచివాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు

## - కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో సీఐ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి ఫిబ్రవరి 1, నేరాల నియంత్రణకు సిసి కెమెరాల ఏర్పాటు ఆవశ్యకమని పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ అన్నారు. శనివారం పట్టణంలోనిఫారెన్ స్ట్రీట్ లో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం లో భాగంగా కాలనీలోని పలువురు ఇండ్లలలో తనిఖీలు నిర్వహించారు.

# కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపియస్.

.కర్నూలు(విజయ సారథి):రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధారణ బదిలీలలో భాగంగా ఇంతకుమునుపు కర్నూల్ జిల్లా ఎస్పీగా పనిచేసిన జి. బిందు మాధవ్ ఐపియస్ కాకినాడ జిల్లా ఎస్పీగా బదిలీ కావడంతో ఆ స్థానంలో విక్రాంత్ పాటిల్ ఐపియస్ కర్నూల్ జిల్లా నూతన ఎస్పీగా జల్లా పోలీసు కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మొదటగా ఏఆర్ సిబ్బందిచే గౌరవవందనం స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన విక్రాంత్ పాటిల్ ఐపియస్ కి పూరోహితులు ఆశీస్సులు అందజేశారు. అనంతరం డిపిఓ లోని వ్యాస్ ఆడిటోరియంలో మిడియాతో జిల్లా ఎస్పీ మాట్లాడారు. శనివారం కర్నూలు జిల్లా ఎస్పీగా భాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాకు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, రాష్ట్ర డిజిపి లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు చేపడతామన్నారు. మహిళలు, చిన్న పిల్లల పట్ల జరిగే నేరాల పై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇటీవల కాలంలో జరుగుతున్న సైబర్ నేరాల నివారణకు గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. సైబర్ నేరాలు చేధించడం, కట్టడితో పాటు , సైబర్ నేరాల నివారణకు అవగాహన చర్యలు తీసుకుంటామన్నారు. డిజిటల్ అరెస్టు, ఆధార్ కార్డు నెంబర్ తో మోసాలు , క్రెడిట్ కార్డు లిమిట్ పెంచుతామనే సైబర్ మోసాల పట్ల ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ మోసాల విడియో క్లిప్పింగ్స్ ను కళాశాల , పాఠశాలల అధ్యాపకులు, మహిళ పోలీసులు, మీడియా ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. సైబర్ నేరాల నివారణ, పోక్సో చట్టం గురించి విద్యార్థులకు తెలియజేస్తామన్నారు. ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటామన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాలతో నేర రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి గ్రామంలో, పట్టణంలో సిఎస్ ఆర్ నిధులతో సిసి కెమెరాల నిఘాను పెంచుతామన్నారు. ఏ చిన్న పాటి సంఘటన జరిగిన కేసులు ఛేదించడంలో, నిందితులను గుర్తించడంలో సీసీ కెమెరాలు కీలకంగా పని చేస్తాయన్నారు. నేరాల నివారణ లో జిల్లా పోలీసుశాఖ కు జిల్లా ప్రజలు మరియు మీడియా తమ వంతు సహాకారం అందించాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం జిల్లా పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమావేశం నిర్వహించారు. పలు సూచనలు చేసి దిశా నిర్ధేశం చేశారు. నేరాల నియంత్రణకు గట్టి చర్యలు తీసుకోవాలన్నారు. విక్రాంత్ పాటిల్ ఐపియస్ గురించి?విక్రాంత్ పాటిల్ 2012 బ్యాచ్ ఐపీఎస్ అధికారి. తమిళనాడు రాష్ట్రం కేడర్ కు ఎంపికైన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ అయ్యారు.2016 లో తుళ్లూరులో ఎఎస్పీ గా, 2017 లో పార్వతీపురం ఓఎస్టీగా పనిచేసి ఎస్పీగా పదోన్నతి పొందారు.2018లో చిత్తూరు జిల్లా ఎస్పీగా , ఆ తర్వాత 2019 లో విశాఖపట్నం డీసీపీగా , గుంతకల్లు రైల్వే ఎస్పీగా, విజయవాడ డీసీపీగా, 2021 లో విజయనగరం 5 వ ఎపిఎస్పీ బెటాలియన్, 2023లో పార్వతీపురం మన్యం ఎస్పీగా పనిచేశారు.2024 లో ఎపిఎస్పీ 3 వ బెటాలియన్ కాకినాడ కమాండెంట్ గా , ఆ తర్వాత కాకినాడ జిల్లా ఎస్పీగా పనిచేసి ప్రస్తుతం బదిలీపై కర్నూలు జిల్లాకు వచ్చారు. సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ మహేష్ కుమార్, అడిషనల్ ఎస్పీలు హుస్సేన్ పీరా, కృష్ణమోహన్, డిస్పీలు , సిఐలు, ఆర్ ఐలు, ఎస్సైలు, ఆర్ ఎస్సైలు, డిపిఓ సిబ్బంది నూతన జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కలు, పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా పటిష్ట చర్యలు తీసుకుంటాం.

## ప్రజలకు సేవలందించేందుకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటాం

## ఎక్కడైనా సమస్యలుంటే సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటాం



# పంచాయతీరాజ్ డి ఈ ఈ రామనారాయణ కి ఘనంగా సత్కారం

కాకినాడ(విజయ సారథి): మంచిగా పని చేసే ఉద్యోగులకు ప్రజల ఎల్లప్పుడు తోడుగా ఉంటారు ఉద్యోగులు ప్రజలకు ఉత్తమ సేవలు అందజేస్తూ వారి మన్ననలు పొందాలి. పనిచేసే ఉద్యోగులకు ప్రజలు గుర్తింపు ఎల్లప్పుడూ ఉంటుంది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రమళ్ల రామకృష్ణ, జడ్పిటిసి నల్లమిల్లి మగతాయారు ఎంపీడీవో ఎన్ కీర్తి స్పందన, తాసిల్దార్ ఐపీసెట్టి, మండల ఇంజనీరింగ్ అధికారి రాంబాబు, నాగేశ్వరరావు, రాయవరం మండల పరిషత్ కార్యాలయం సిబ్బంది, సచివాలయం సిబ్బంది, రామనారాయణ బంధువులు , శ్రేయోభిలాషులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు



# నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు.

జయశంకర్ భూపాలపల్లి,ఫిబ్రవరి 1, నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో నేషనల్ డి వార్మింగ్ డే జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొని అధికారులకు పలు సూచనలు చేశారు. ఫిబ్రవరి 10న తీసుకొని వారికి తిరిగి 17 వ తేదీన అల్బెండజోల్ మాత్రలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా 69,652 మంది పిల్లలు గుర్తించడం జరిగిందని జిల్లాలోని అన్నిప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వైద్యాధికారి నుండి మొదలు కొని ఆశా సిబ్బంది వరకు డి వార్మింగ్ డే లో భాగస్వాములు కావాలని ఆదేశించారు. చిన్నారులకు వైద్య సిబ్బంది పర్యవేక్షణ లో మాత్రమే మాత్రలు ఇవ్వాలని పేర్కొన్నారు.పంచాయతీ అధికారులు గ్రామాలలో టామ్ టామ్ వేయించి అల్బెండజోల్ మాత్రల వాడకం గురించి విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలకు అల్బెండజోల్ మాత్రలు అందించాలని సూచించారు. గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు, ఇతర రాష్ట్రాల నుంచి వలస వచ్చిన పిల్లలకు, వివిధ కారణాల వల్ల ఇంటి వద్ద ఉన్న పిల్లలను గుర్తించి మాత్రలు అందించాలని తెలిపారు. 1 నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు ట్యాబ్లెట్లును పిండి చేసి అందించాలని, 3 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నేరుగా ట్యాబ్లెట్లు అందించాలని తెలిపారు.

## రాజుపాలెం నుండి రామవరం వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులను పరిశీలించిన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్



కాకినాడ(విజయ సారథి):కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలంలోని రాజుపాలెం గ్రామం నుండి జగ్గంపేట మండలం రామవరం గ్రామం వద్ద ఉన్న నేషనల్ హైవే ని కలుపుతూ 11 కిలోమీటర్లు 29 కోట్ల రూపాయలతో డబల్ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు దృఢంగా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తామరాడ వద్ద పంచాయతీరాజ్ నిధులతో 20 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్లు పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, జడ్పిటిసి తోట గాంధీ,ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు,వీరంరెడ్డి కాశీబాబు,చదరం చంటిబాబు,అను కుల శ్రీకాంత్,జ్యోతుల రాంబాబు,కాళ్ల వెంకటేష్, దేవరపల్లి మూర్తి, బస్వా చినబాబు, గంధం ఈశ్వరరావు,గోడే దొరబాబు,గొల్లపల్లి సూరిబాబు,పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## ముద్రగడనుకలిసినఒమ్మంగి,రాచపల్లి గ్రామ రైతులు

కిర్లంపూడి(విజయ సారథి): మాజీ మంత్రి,సీనియర్ వైసిపి నాయకులు ముద్రగడ పద్మనాభంను ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన ఒమ్మంగి, రాచపల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులు కాకినాడ జిల్లా కిర్లంపూడిలో ఉన్న ముద్రగడ నివాసంలో కలిసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు.రాచపల్లి, ధర్మవరం, ఒమ్మంగితోపాటు పలు గ్రామాల్లో రైతులు పంటల పండిస్తున్నప్పటికీ,ఏలేరు కాలువ నుండి నీరు తమ పంట పొలాలకు రాకండా ఇతర ప్రాంతాలకు నీరుని తరలిస్తున్నారని, తమ గ్రామాల పరిధిలో ఉన్న పంట పొలాలకు నీరు అందక, పంటల పండక అప్పుల పాలవుతున్నామని రైతులు ముద్రగడ వద్ద ఆవేదన వ్యక్తం చేశారు.

## ప్రతి ఒక్క వ్యాపారస్తుడు ఫోస్టాక్ శిక్షణ సర్టిఫికెట్ కలిగి ఉండాలి



శ్రీకాకుళం(విజయ సారథి):ఆరోగ్యమే మహాభాగ్యము ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మిద్దాం మన తోటి వారి రోగాల బారి నుండి రక్షిద్దాం నేను నినాదంతో అరుణోదయ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో కాయ్ వంచిబాబు గ్రామీణ వికాస మండల్ వారి సహకారంతో ఆంధ్రప్రదేశ్ అంతటా అన్ని జిల్లాలలో కూడా ప్రభుత్వ సహాయ సహకారంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ శిక్షణ కార్యక్రమం గురించి వ్యాపారస్తులకి అవగాహన కల్పిస్తూ వారిని చైతన్యవంతులు చేయడానికి నడుము కట్టింది అరుణోదయ ఈ సందర్భంగా అరుణ్ కుమార్ మాట్లాడుతూ భగవంతుడు మనకు ఇచ్చినటువంటి ఎంత విలువైనటువంటి జీవితాన్ని పరిశుభ్రమైన ప్రకృతిని మనము అనేక రకాలైనటువంటి కృత్రిమముల ద్వారా శిక్షణ లేక రసాయనిక పదార్థాలను ఆహార పదార్థాలు నిల్వ చేసే విషయంలో తయారు చేసే విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు తెలియక అమాయక ప్రజలు రోగాల బారిన పడుతున్నారని దాని నివారించుటకు ప్రతి ఒక్క పౌరుడు నడుము కట్టి మాతో సహకరించాలని చేయి చేయి కలపాలని విద్యార్థి దశ నుండే ఇటువంటి గొప్ప అవగాహన కల్పించే దిశగా పనిచేస్తున్నామని దీనికి ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరారు ఈ సందర్భంగా కార్యకర్తలను ఏర్పాటు చేసి వారికి ధ్రువీకరణ పత్రాలను వ్యాపారస్తులకు అవగాహన కల్పించే మెటీరియల్ ని అందజేశారు నారాయణరావు సూరిబాబు అప్పలరాజు రమేష్ గీత మొదలగు వారు పాల్గొన్నారు

# వనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ సేవలను వినియోగించండి

నంద్యాల(విజయ సారథి):వనమిత్ర పేరుతో వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని ఎన్ఐసి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అర్బన్ సచివాలయ సిబ్బందితో కలెక్టర్ సమీక్షించారు. జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో సుబ్బారెడ్డి, డిఎల్డిఓ శివారెడ్డి, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు తదితరులు పాల్గొన్నారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవలు అందించేందుకు వనమిత్ర పేరుతో ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించిందని ఇందుకోసం 9552300009 మొబైల్ నెంబర్ వాట్సాప్ ద్వారా ప్రభుత్వ సేవలను అందించేందుకు సిద్ధం కావాలని తెలిపారు. తొలి దశలో 161 ప్రభుత్వ సేవలను అందించనుందని భవిష్యత్తులో 500 రకాల సర్వీసులకు పొడిగిస్తోందని వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రభుత్వ సేవల వినియోగంపై పూర్తిస్థాయి అవగాహన పొంది అమలు చేయాలన్నారు. ప్రస్తుతం దేవాదాయ, పిజిఆర్ఎస్, ఏపీఎస్ఆర్టీసీ, ఎనర్జీ సర్వీసెస్, మునిసిపల్, రెవెన్యూ, ఆరోగ్య, పోలీస్ శాఖలకు సంబంధించిన సేవలను ప్రారంభించారని వాట్సాప్ ద్వారానే సర్వీసులను అందించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో తొమ్మిది రకాల సర్వేలను సచివాలయ సిబ్బంది చేస్తున్న నేపథ్యంలో డేటా బేస్ పక్కాగా ఉంటే పాలన సంస్కరణలకు ఉపయోగపడుతుందని తప్పుడు డేటాను నమోదు చేయడం వల్ల సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వేలకు సంబంధించి పట్టణ ప్రాంతాలలో 30 వేల యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని త్వరితగతిన సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పూర్తిచేసిన ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్లలో 7,285 యూనిట్లు వినియోగంలో లేనట్లు నివేదించారని మరోసారి సరిచూసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు.

## సచివాలయ సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియ




ఎంఎస్ఎంఈ సర్వే యూనిట్ల అన్నిటిని కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. విద్యుత్ కమర్షియల్ కనెక్షన్ ఉన్న ప్రతి సంస్థను కూడా ఎంఎస్ఎంఇ యూనిట్ గా పరిగణించి సర్వే నిర్వహించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హౌస్ హోల్డ్ డేటాను క్యాప్చరింగ్ చేసి జియో కోఆర్డినేట్ చేయాలన్నారు. మిస్సింగ్ ఎంప్లాయిస్ హౌస్ హోల్డ్ డేటాను కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాథమిక పరస్పర వ్యవసాయ సంఘాల లబ్ధిదారుల ఈ కేవైసీ ని కూడా పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టండి

### మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి




కర్నూలు(విజయ సారథి):గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్నపిల్లలకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ శ్రీమతి ఏ.సూర్య కుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు.. శుక్రవారం ఉదయం సునయన ఆడిటోరియంలో వివిధ ఐసిడిఎస్ అంశాల అమలు పై మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణు గోపాల్ రెడ్డి తో కలిసి మహిళ, శిశు అభివృద్ధి వికలాంగులు మరియు సీనియర్ సిటిజన్స్ శాఖల సెక్రటరీ ఐసిడిఎస్ సిడిపిఓ, సూపర్వైజర్ లతో సమీక్ష నిర్వహించారు.. ఈ సందర్భంగా సెక్రెటరీ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ లోని పిల్లలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు మంచి పోషకాహారాలు అందిస్తున్నారన్నారు.. ఈ పోషకాహారం తీసుకోవడం వల్ల గర్భిణీ స్త్రీలకు, చిన్న పిల్లలకు రక్తహీనత, బరువు తక్కువ వంటి సమస్యలు తలెత్తకుండా ఉంటాయన్నారు.. కావున అంగన్వాడి సెంటర్ లలో ఉన్న టీచర్లు, హెల్పర్లు నిబద్ధతతో పనిచేసి గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు పోషకాహారము సక్రమంగా అందజేయలన్నారు.. అదే విధంగా పోషకాహారమే కాకుండా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ఆరోగ్యంగా ఉండే విధంగా పలు సూచనలు ఎప్పటికప్పుడు వారికి తెలియజేస్తూ వారిని ఆరోగ్యంగా ఉంచే విధంగా సూపర్వైజర్లు, సిడిపివో లు సక్రమంగా బాధ్యత నిర్వహించాలన్నారు.. దేశంలో ఉన్న అంగన్వాడీ సెంటర్లలో కంటే మన రాష్ట్రంలో అంగన్వాడీ సెంటర్లలో మంచి పోషకాహారం అందించడం జరుగుతుందన్నారు.. చిన్నపిల్లల మెదడు 1000 రోజుల లోపల అభివృద్ధి చెందుతుందని, అంత లోపల పిల్లలకు సరైన పోషకాహారము అంగన్వాడీ కేంద్రాలలో అందించాలన్నారు..తల్లి విద్యావంతురాలు అయితే పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు.బాల్య వివాహాలు, మేనరిక వివాహాలు, చిన్న వయసులోనే గర్భం దాల్చకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నావని, ప్రస్తుతానికి 50 సంవత్సరాలు పూర్తి అయినదన్నారు.. కావున రాష్ట్రంలో గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఉండకుండా చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ను దేశంలో అగ్రగామిగా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో 1975వ సంవత్సరము నుండి ఐసిడిఎస్ కార్యక్రమాలు జరుగుతున్నాయని, 50 సంవత్సరాలు నిండిన సందర్భంగా ఐసిడిఎస్ యొక్క కార్యక్రమాలు చాలా సక్రమంగా జరుగుతున్నప్పటికీ కొన్ని ప్రదేశాలలో పిల్లలు బరువు తక్కువగా, ఎత్తు తక్కువగా ఉండటం గర్భిణీ స్త్రీలు రక్తహీనత బాధపడటం వంటి సంఘటనలు ఇంకా చూస్తున్నామన్నారు... వీటిని వెంటనే తగ్గించే విధంగా ఐసిడిఎస్ సిబ్బంది సమిష్టిగా చర్యలు తీసుకొని చిన్న పిల్లలు, గర్భిణీ స్త్రీల ఆరోగ్యాలు బాగు ఉండే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు.అనంతరం డైరెక్టర్ మండలాల వారీగా అంగన్వాడీ కేంద్రాలలో ఉన్న త్రాగునీరు, టాయిలెట్స్, కరెంటు మొదలగు విషయాలపై మరియు పిల్లల ఎత్తు, బరువు, రక్తహీనత, గర్భిణీ స్త్రీల రక్తహీనత పోషకాహార సరఫరా మరియు పిల్లల ఆరోగ్య పరిస్థితుల అంశాల పై సమీక్ష నిర్వహించి వారు వెనుకబడిన విషయాలలో తగు సూచనలు ఇచ్చారు..జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలకు, బాలింతలు, చిన్న పిల్లలకు అందించే పోషకాహారం నాణ్యతగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో ఐసిడిఎస్ పిడి నిర్మల, సిడిపిఓలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఉర్దూ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం

### ఎం.పి బస్తిపాటి నాగరాజు

కర్నూలు(విజయ సారథి):ఉర్దూ పాఠశాలలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎం.పి బస్తిపాటి నాగరాజు అన్నారు... రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ నాయకులు పంచలింగాల గ్రామంలోని ఎం.పి నివాసంలో ఆయనను కలిసి , ఉర్దూ పాఠశాలల సమస్యల పై వినతిపత్రం సమర్పించారు.ఈ సంధర్భంగా రూట నాయకులు 45 మంది విద్యార్థులు ఉన్న ఉర్దూ ప్రాథమిక పాఠశాలలను మోడల్ పాఠశాలగా అప్గ్రేడ్ చేయాలని , అలాగే 6,7,8 తరగతులలో 30 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాలలుగా అభివృద్ధి పరచాలని ఎం.పి ని కోరారు.. అనంతరం ఎం.పి నాగరాజు మాట్లాడుతూ ఉర్దూ పాఠశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# విద్యార్థులకు పదో తరగతి కీలకం

కర్నూలు(విజయ సారథి): విద్యార్థులకు పదో తరగతి కీలకమని, ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10 వ తరగతి విద్యార్థులకు సూచించారు..శనివారం పత్తికొండ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాలల ను ఎమ్మెల్సీ బీటీ నాయుడు,పత్తికొండ ఎంఎల్ఏ కెఈ శ్యామ్ బాబు తో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులతో ముచ్చటిస్తూ పదవ తరగతి వవిద్యార్థులు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కలెక్టర్ తెలిపారు.. సైన్స్, గణితం సబ్జెక్ట్ లలో సిలబస్ ఎంతవరకు పూర్తి చేశారని కలెక్టర్ అక్కడే ఉన్న సైన్స్, గణితం టీచర్లను అడిగి తెలుసుకున్నారు ... వర్చువల్ క్లాస్ లు ఏ విధంగా జరుగుతున్నాయి, సబ్జెక్ట్ అర్థం అవుతుందా అని కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు... ఉపాధ్యాయులు చెప్పే సబ్జెక్ట్ లలో ఏమైనా అర్థం అవ్వకపోయినా, లేదంటే క్లాసులు మిస్సయనా క్లాస్ రూమ్ లో ఉన్న ఇంటరాక్టివ్ ప్లాట్ ప్యానెల్ లలో, యూ ట్యూబ్ లో చూసి సబ్జెక్ట్ ను అర్థం చేసుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు...కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వంట గదిలో గ్యాస్ వినియోగించడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. బియ్యాన్ని పరిశీలించారు.. వంటగది, టాయిలెట్స్ మెయింటెనెన్స్ ను చూసి కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు... అదే విధంగా మంజూరైన కస్తూర్బా జూనియర్ కళాశాల కోసం స్థలాన్ని పరిశీలించాలని కలెక్టర్ పత్తికొండ ఆర్డీఓను ఆదేశించారు.పత్తికొండ ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎవరైతే 90 శాతం మార్కులు సాధిస్తారో వారికి ఉచితంగా ల్యాప్ టాప్ లు అందచేసే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే తెలిపారు...ఇంటర్మీడియట్ పరీక్షలకు సంసిద్ధులు కావాలి డా.బిఆర్.అంబేద్కర్ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులతో కలెక్టర్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్షలు త్వరలో జరగనున్నాయని, పూర్తి స్థాయిలో ప్రిపేర్ కావాలని సూచించారు.. విద్యార్థులు అందరూ బాగా కష్టపడి చదివి ఫస్ట్ క్లాస్ లో పాస్ కావాలన్నారు. ఉన్నత స్థాయిలో ఉన్న వారిని స్ఫూర్తిగా తీసుకొని, మీరు కూడా అదే విధంగా జీవితంలో పైకి రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.. డా.బి.ఆర్.అంబేద్కర్ కళాశాలలో ఎక్కువ ఓపెన్ స్పేస్ ఉందని, ఆ స్థలాన్ని మల్టీపర్పస్ గా వినియోగించుకోవడంతో పాటు బాస్కెట్ బాల్ కోర్టు ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ కళాశాల ప్రిన్సిపల్ ను ఆదేశించారు..అనంతరం కళాశాల వంట గదిని పరిశీలించి, విద్యార్థుల కోసం వండిన వంటకాలను పరిశీలించారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు..పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ త్వరలోనే ఇంటర్ పరీక్షలు రానున్నాయని ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. అదే విధంగా క్రీడల పట్ల కూడా యువత ఆసక్తి పెంచుకొని వాలీబాల్, చెస్, కోకో క్రీడలు ఆడడం వల్లా మానసికంగా, శారీరకంగా ఉత్సాహంగా ఉంటారన్నారు...జిల్లా కలెక్టర్ గారి వెంట అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, పత్తికొండ





### ప్రతి ఒక్క విద్యార్థి 10వ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి

### జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



ఆర్డీఓ భరత్ నాయక్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రిన్సిపల్ షబానా, గురుకుల కళాశాల ప్రిన్సిపల్ సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్

అనంతపురం(విజయ సారథి):అనంతపురం నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న 39 వార్డు సచివాలయం పరిధిలోని అశోక్ నగర్ ప్రాంతంలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ పాల్గొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి మంజుల అనే లబ్ధిదారురాలికి వితంతు పెన్షన్ కింద 4,000 రూపాయలు మరియు దినేష్ అనే లబ్ధిదారుడికి దివ్యాంగుల పెన్షన్ కింద 6,000 రూపాయ ులు, ఇతర పెన్షన్లు జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎన్టీఆర్ భరోసా పథకం కింద అంద జేసిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఆఫీసర్ విజయ్ కుమార్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థినులు క్రమ-శిక్షణతో మెలగాలి

### నిందితులను కఠినంగా శిక్షిస్తున్నాం

### విద్యార్థినులు సంయమనం పాటించాలి

### శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం(విజయ సారథి):విద్యార్థినులు క్రమశిక్షణతో మెలగాలని, తమ లక్ష్యాలపై గురి పెట్టి ఉన్నత లక్ష్యాలను సాధించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జనవరి 30న జరిగిన విద్యార్థినిపై జరిగిన దాడిని గురించి ఎమ్మెల్యే శనివారం ఆరా తీశారు. ఈ సందర్భంగా వార్డెన్కు మద్దతుగా విద్యార్థినులు ర్యాలీకి సిద్ధమవుతుండడంతో ఇటువంటి చర్యలకు విద్యార్థినులు పాల్పడవద్దని, సంయమనం పాటించాలని హితవు పలికారు. విద్యార్థినులతో మాట్లాడుతూ చట్టం ముందు అందరూ సమానమని, నిందితులపై కఠినచర్యలు తీసుకుంటామని వివరించారు. పోలీసు దర్యాప్తు కొనసాగుతోందని త్వరలోనే నిందితులను పట్టుకుంటారని చెప్పారు. కళాశాల మైదానంలో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సరికాదని, నిర్వాహకులపై కూడా చర్యలు తీసుకుంటామని వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ సూర్యచంద్రరావుతో మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థినులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కళాశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. అనంతరం జూనియర్ కళాశాలతో పాటు, ఆరు హాస్టల్స్ను పరిశీలించారు. విద్యార్థినులకు రక్షణ కల్పిస్తామని త్వరలోనే కేంద్ర, రాష్ట్ర మంత్రులతో, జిల్లా ఉన్నతాధికారులతో చర్చించి హాస్టల్ లో ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేపడతామని తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్రరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, కళాశాల సిబ్బంది ఉన్నారు.

PRINTED, EDITED, PUBLISHED AND OWNED BY P.VENKATESWARLU, PRINTED AT PRAVEEN OFFSET PRINTERS, OLD BUSTAND, KURNOOL-518001 AP, PUBLISHED FROM HO.NO.45/403- 10, BHAGATSING NAGAR, KURNOOL AP, Cell : 9700370499, Email : vijayasarathi2010@gmail.com